కర్నూలు | నంద్యాల
వార్త
29 మార్చి , 2025 శనివారం పేజీలు 4

## ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టరు



**నంద్యాల, మార్చి 28, ప్రభాతవార్త**

జిల్లాలో విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవార కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ లో ఉగాది ఉత్సవ వేడుకలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జెసి విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పండుగరోజు పంచాంగశ్రవణం, కవిసమ్మేళనం, పురస్కారాల ప్రదానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఆడిటోరియంను తీర్చిదిద్దడంతో పాటు మామిడితోరణాలు, అరటిబోదెలు, రంగవల్లులు తదితర అలంకారాలు చేపట్టాలన్నారు. మంచి పురోహితుడిని నియమించాలని దేవాదాయశాఖ అధికారి మోహన్‌ను ఆదేశించారు. సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఓను ఆదేశించారు. వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన పురస్కార గ్రహీతలను గుర్తించి తీసుకు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. షడ్రుచు లతో కూడిన ఉగాది పచ్చడి ఏర్పాటుచేయాలని సూచించారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యపనులతో పాటు తాగునీటి సదుపాయం కల్పించాలని మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డిని కలెక్టరు ఆదేశించారు. ప్రొటోకాల్ ప్రకారం ఎవరు మిస్ కాకుండ ప్రజాప్రతినిధులు, పురప్రముఖులను ఆహ్వానించాలని నంద్యాల రూరల్, అర్బన్ తహాశీల్దార్లను కలెక్టరు ఆదేశించారు.

## పలుకూరులో.. అక్రమతవ్వకాలు?

**- శివుని మాన్యానికి ఎగనామం**
**- అర్చకుడిని బెదిరించినట్లు సమాచారం**

**నంద్యాల, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి**

బనగానపల్లె నియోజకవర్గం పలుకూరులో దేవాదాయ శాఖ భూములు 308లోజోరుగా తవ్వకాలు జరుగుతున్నా ఎవ్వరు పట్టించుకోకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేవాదాయశాఖ పిజిఆర్ఎస్ పెండింగ్‌లో ఉన్న సర్వేనెంటర్లలో మైనింగ్ రవాణా నాపరాళ్లను అక్రమార్కులు సొమ్ము చేసుకుంటుండటం చూసి ప్రజలు నివ్వెర పోతున్నారు. ఇటీవల పూజలు అందిస్తున్న అర్చకులు నిలదీయగా నీ అంతు చూస్తామని బెదిరించినట్లు సమాచారం. పలుకూరు గ్రామసర్వేనెంబరు 308లో సుమారు 8ఎకరాలు నాలుగుఎకరాల్లో విడదీసి కబ్జాచేసి అక్రమంగా మైనింగ్ చేస్తూ భారీగా జేబులు నింపుకొంటున్నారు. కొంతమంది లక్షలు గడిస్తున్నట్లు సమాచారం. అధికారులు పట్టించుకోకపోవడంతో రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. రామేశ్వర ఆలయపూజారి భాస్కరయ్య ఏమిటి ఇది అడిగినందుకు బెదిరించినట్లు తెలుస్తున్నది. ప్రజాదర్బారులో ఈ అంశంపై కలెక్టరుకు విన్నవించగా అధికారులు సర్వేకు వచ్చిన ఏమాత్రం ఫలితం లేదని పలువురు చెబుతున్నారు. ఈ వ్యవహారం ఏ మలుపుతిరుగుతుందో వేచి చూడాల్సిందే.



# కైలాసవాహనంపై.. శ్రీస్వామిఅమ్మవార్లు..!




**: మహాదుర్గ అలంకారంలో అమ్మవారు**

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి28, ప్రభాతవార్త :**

ఉగాది మహోత్సవాల సందర్భంగా రెండవ రోజైన శుక్రవారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించబడ్డాయి. ఆ తరువాత ఉదయం గం. 8.00 నుండి స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్టానాలు రుద్రహోమం నిర్వహించబడ్డాయి. అదే విధంగా అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడింది. ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకు మార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది. కాగా సాయంత్రం 5.30 గంటలకు సాయంకాల పూజలు, జపానుష్టానములు జరిపించబడ్డాయి.

**కైలాసవాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు:** ఈ ఉత్సవాలలో భాగంగానే ఈ సాయంకాలం స్వామిఅమ్మవార్లకు కైలాసవాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులు కైలాసవాహనసేవపై వేంచేబు చేయించి విశేష పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. కైలాసవాహనంపై అధిరోహించిన స్వామిఅమ్మవార్లను దర్శించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని, సకలశుబాలు కలుగుతాయని చెప్పబడుతోంది.

**మహాదుర్గ అలంకారంలో అమ్మవారు:** ఉత్సవాలలో భాగంగా శుక్రవారంనాడు శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తికి మహాదుర్గ అలంకారం గ్రామోత్సవం జరిగింది. అష్టభుజాలు గ ఈ దేవి శంఖం, చక్రం, గద, పద్మం, త్రిశూలం, ఖడ్గం మొదలైన వాటిని ధరించి ద ర్శ న ం ఇచ్చారు.





అదే విధంగా గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కోమ్ముకోయ్య నృత్యం, ముంభాయ్ డోల్ ధేష్, విళక్కు, స్వాగత నృత్యం , వీర భద్రడోలు కుణిత, జాంజ్‌పథక్ (కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేశాలు, నందికోలుసేవ, తప్పేట చిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ధమురుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి. ఈ గ్రామోత్సవంలో శ్రీశైలదేవస్థానం యం. శ్రీనివాసరావు దంపతులు, అర్చకస్వాములు, వేద పండితులు, అదికారులు, భక్తులు, పెద్ద సంఖ్యాలో పాల్గొని శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని పరవశించారు.




## తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త..!

**- మీ పిల్లలు మొబైల్ తో ఏం చేస్తున్నారో.. ఏం చూస్తున్నారో తెలుసా..!?**
**- కాస్త వారిపై ఒక లుక్ వేయండి**
**- బెట్టింగ్ భూతం వల నుంచి కాపాడుకోండి**

**గడివేముల, మార్చి28, ప్రభాతవార్త;**

ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్న సంగతి అందరికీ తెలిసిందే. కాకపోతే తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త. ఎందుకంటే మీ పిల్లలు మొబైల్ ఫోన్‌లతో ఏం చేస్తున్నారు, ఆ మొబైల్ ఫోన్లలో ఏం చూస్తున్నారన్న విషయలపై మీరు శ్రద్ధ పెట్టండి. ఎందుకంటే పిల్లలు ఈజీ మనీకి అలవాటు పడి ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో బెట్టింగులు ఆడడం తర్వాత కుటుంబాలు రోడ్డున పడడం జరుగుతున్నాయి. మీ పిల్లలు మంచి వారే కానీ అంతర్జాలంలో వచ్చే యాప్‌లలో ఆశలు కలిగించేలా ఆఫర్స్ ఇస్తూ ఆన్‌లైన్ గేమ్స్ కంపెనీ వలలో పడి ఈజీ మనీ సంపాదించవచ్చన్న భ్రమలో యాప్‌లు ఇన్‌స్టాల్ చేసి వాటి ద్వారా డబ్బులు సంపాదించవచ్చని అనుకుంటున్నారు. ఆపై అత్యాశకు వెళ్లి డబ్బులు పోగొట్టుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. కాబట్టి ఈ ఐపీఎల్ క్రికెట్ సీజన్ అయిపోయే వరకు ప్రతిఒక్కరూ తమ తమపిల్లలపై కాస్త నిఘా పెట్టాలన్న విషయం గుర్తు పెట్టుకోండి.




## ప్రజా సమస్యలను పరిష్కరించే దిశలో ముందుకు వెళ్తున్నాం

**- మీ సమస్య-మాపరిస్కారం కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, మార్చి 28, ప్రభాతవార్తః**

ప్రజాసమస్యలను పరిష్కరించే దిశలో తాము ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నియోజకవర్గ ప్రజల నుండి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం కోసం ఆయన మీ సమస్య-మాపరిస్కారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన కార్యాలయంలోని శ్రీఆర్య ఫంక్షన్‌హాల్‌లో కార్యక్రమాని న్ని ప్రారంభించి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషాతో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. కర్నూలు నగరంలోని వివిధ వార్డుల నుండి ప్రజలు వచ్చి తాగునీటి సమస్యలు, విద్యుత్ స్థంబాలు, డ్రైనేజీ, పెన్షన్లు, లా య్యండ్ సమస్యలు, ఉద్యోగాల కొరకు అప్లికేషన్, ఆసుపత్రికి సంబంధించిన సమస్యలు, రెవిన్యూసేవలు, ముఖ్యమంత్రి సహాయ నిధి ధరఖాస్తులు ప్రాపర్టీ టాక్సు, రోడ్లు, పార్కులు పలు అభివృద్ది పనులుచేయాలంటూ మొత్తం 144 సమస్యలకు సంబంధించి వినతిపత్రాలు అందించారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గంలోని ప్రజలు సమర్పించిన వినతుల సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించేదిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రిగా బాద్యతలు నిర్వహిస్తున్నప్పుడు రాష్ట్రంలోని ఇతర జిల్లాలు ఢిల్లీతో పాటు విదేశాలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. అందుకే నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈకార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అధికారులు ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. కార్యక్రమంలో డిఆర్వో సి వెంకటనారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఆర్డీఓ సందిప్, టౌన్ డిఎస్పీ బాబుప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును వడ్డించిన ఎమ్మెల్యే కోట్ల

**బేతంచెర్ల, మార్చి28, ప్రభాతవార్త:**

ముస్లింలకు అత్యంత పవి త్ర మాసమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పూనిన ముస్లిం సోదరులకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి శుక్రవారం స్థానిక షాదిఖానా నందు ఇఫ్తార్ విందును వడ్డించారు. పలువురు నాయకులు, కార్యకర్తలతోపాటు యువ నాయకురాలు కోట్ల చిత్రమ్మతో కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ఇఫ్తార్ విందును వడ్డించడం జరిగింది. వారితోపాటు టీడీపీ మండల నాయకులు యల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్నలక్ష్మి, బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, భీమేశ్వరరెడ్డి, పోలూరు రాఘవరెడ్డి, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు, అడ్వకేట్ భాస్కర్‌రెడ్డి, కోట్ల పీఏ వెంకటరెడ్డి, చెరుకలిచెరువు శివ, కమిషనర్ హరిప్రసాద్, సీఐ వెంకటేశ్వరరావు, ముస్లిం నాయకులు జాకీర్ హుస్సేన్, ఫయాజ్, ఎంఎస్, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమానికి పీ4 విధానం : జిల్లా కలెక్టర్




**కర్నూలు, మార్చి 28, ప్రభాతవార్త :**

సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ 4 విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పేదరిక నిర్మూలనకు పై ఉన్న పీ4 (ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం) విధానం పై స్టేక్ హోల్డర్లతో, ఇండస్ట్రియల్ అసోసియేషన్స్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రముఖులు తదితరులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా ముఖ్యమంత్రి పేదరికం లేని సమాజంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో పీ4 (పబ్లిక్‌ప్రైవేటుపీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ఉగాది నాడు ప్రారంభించనున్నారని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అత్యంత పేదరికం లో ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ఈ కార్యక్రమం లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. వీరిని గుర్తించేందుకు గత నెల 25వ తేది నుండి మార్చి 25వ తేది వరకు సర్వే ను నిర్వహించడం జరిగిందన్నారు... ఈ సర్వేలో ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి అత్యంత పేదరికంలో ఉన్న 20 శాతం మందిని గుర్తించడం జరిగిందన్నారు. పీ4 విధానంలో భాగంగా పేదరిక నిర్మూలనకు వీలుగా 10 సూత్రాలను అనుసరించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. జీరో పావర్టీ, ఉపాధి, మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యం, ప్రతి కుటుంబానికి నీరు ఇవ్వడం, రైతువ్యవసాయ సాంకేతికత, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛ ఆంధ్ర తదితర సూత్రాల అమలు ద్వారా పీ4 విధానం అమలు అవుతోందన్నారు. పేదలకు అండగా నిలవాలనుకునే దాతలు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమం లో భాగస్వాములు అయి, తగిన సహకారం అందచేయవచ్చని కలెక్టర్ తెలిపారు.. అండగా నిలబడే వారిని మార్గదర్శిగా పేర్కొంటూ, పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్గదర్శి తోడ్పడతారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి క్యూ ఆర్ కోడ్ ఉందని, తద్వారా మీ అభిప్రాయాలు తెలియచేయవచ్చని కలెక్టర్ సూచించారు.. సమావేశంలో పీ 4 విధానం అమలుకు సంబంధించి సమావేశంలో పాల్గొన్న ఎమ్మిగనూరు ఎంఎల్ఏ జయ నాగేశ్వర రెడ్డి, పాణ్యం ఎంఎల్ఏ గౌరు చరిత, పత్తికొండ ఎంఎల్ఏ కే.ఈ.శ్యాం బాబు, స్టేక్ హోల్డర్లు, ఇండస్ట్రియల్ అసోసియేషన్స్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇతర ప్రజా ప్రతినిధులు, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్యను.. హతమార్చిన భర్త



**వెలుగోడు, మార్చి 28, ప్రభాతవార్తః**

అనుమానంతో భార్యను భర్త హతమార్చిన సంఘటన మండల పరదిలోని తిమ్మనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. భర్త చిన్నమధు కృష్ణ పోతిని తన భార్య పశువుల లక్ష్మిదేవి (35) సంవత్సరాలు గొడ్డలి కామతో తలపై కొట్టగా బలమైన రక్తగాయమై అక్కడికక్కడే చనిపోయిందని వెలుగోడు ఏఎస్ఐ షేక్షావలి తెలిపారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నదన్నారు. మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బీడు భూముల్లో ఉద్యానపంటలు ప్రోత్సహించాలి : జిల్లాకలెక్టరు

**నంద్యాల, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లాలో ఖరీఫ్ చివరలో 2లక్షల ఎకరాల్లో మూడునెలల శనగపంటకు మాత్రమే పరిమితమై మిగిలిన కాలాన్ని వృథాగా ఉంచుతున్న బీడుభూముల్లో ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సెంటీనరి హాలులో నాణ్యమైన ఉల్లి, మిర్చి పసుపు పెంపకం కోసం ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి వర్కుషాపులో కలెక్టరు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హార్టికల్చర్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయఅధికారి మురళీక్రిష్ణ, మార్క్‌ఫెడ్ డిడి హరినాథరెడ్డి, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, మహానంది ఉద్యానవన యూనివర్శిటీ శాస్త్రవేత్తలు డా. ముత్యాలనాయుడు, కిషోర్‌కుమార్, యాగంటి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బాలరాజు, ఐటిసి సంస్థ మేనేజర్ విష్ణువర్ధన్, డిజిటల్‌గ్రీన్‌సంస్థ ప్రతినిది వెంకట్‌గౌడ్, ఎఫ్పిఓలు, హార్టికల్చర్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాకలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల మండలాల్లో శనగ తర్వాత 9నెలల సమయం బీడుభూములుగా పొలాలను వదిలేస్తున్నారన్నారు. సంబంధిత భూముల్లో ఉద్యానపంటలు వేసుకుంటే సదరు మండలాల జీవనప్రమాణాల కంటె ఇతర మండలాల తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుదన్నారు. భూముల్లో ఉద్యాన వాణిజ్యపంటలను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 43శాతం వ్యవసాయ అనుబంధరంగాలు, సర్వీసు విభాగం నుంచి 39శాతం, పరిశ్రమల నుంచి 18శాతం అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. ఉద్యానశాఖ నుంచి రూ. 7వేల కోట్లు, పశుసంవర్ధకశాఖ నుంచి మరో రూ. 7వేల కోట్లు, వ్యవసాయశాఖ రూ. 3వేలకోట్లు, చేపలపెంపకం ద్వారా రూ. 1000కోట్లు వెరసి రూ. 17వేల కోట్లు జిల్లాకు గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌గా ఆదాయం వస్తుందని తెలిపారు. భవిష్యత్తులో 17వేల కోట్ల నుంచి రూ. 22వేల కోట్ల ఆదాయం పెంచే చర్యలు తీసుకుంటూ తలసరి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఉద్యానపంటల పరంగా మామిడి, పూల మొక్కలు 5వేల ఎకరాల్లో, జిల్లాలో ఎకరాకు 262 మెట్రిక్ టన్నుల అరటి దిగుబడి ఉంటే బంచ్ ప్రొడక్టుగా చేయడం ద్వారా ఎకరాకు రూ. 40మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశముందన్నారు. అలాగే యూనివర్శిటీ శాస్త్రవేత్తలు చీడలపీడల నివారణపై పవర్ పాయింటు ప్రజెంటేషన్ చేశారు. మహానంది బనానా ఫార్మర్ సొసైటీ , బొల్లవరం ఫార్మర్ కమిటీ సభ్యులు హుసేన్, అనురాధలను కలెక్టరు శాలువాతో సత్కరించారు..



## మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా.. చలివేంద్రం ప్రారంభం



**కర్నూలు హాస్పిటల్, మార్చి 28, ప్రభాతవార్తః**

నగరంలోని బి క్యాంపు నందు ప్రార్థన మందిరం చర్చి ఎదురు కీ.శే. గుంత లక్ష్మణస్వామి వారి ధర్మపత్ని విజయలక్ష్మమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గత 9 సంవత్సరాలుగా మినరల్ వాటర్ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈచలివేంద్రాన్ని శుక్రవారం మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన ఎండలకు నీరు అందించడం మంచిదని ఆయన పేర్కొన్నారు. ఎండలకు నీరు ఎక్కువగా తాగడం వల్ల ఎటువంటి అనారోగ్యపరిస్థితులు రాకుండా ఉంటాయని నీళ్ల ఎక్కువగా తీసుకుంటే వడదెబ్బ తగలకుండా ఉంటుందని ఆయన తెలిపారు. రైతు మార్కెట్‌కు వచ్చే ప్రజలకు పాదాచారులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, నిర్వాహకుడు గుంత రామ్మూర్తి మిత్రులు శౌరి, భరణి, రమేష్, హేమంత్, రాందాస్, వేణు, మధు, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సారా నిర్మూలనకు సహకరించాలి

**ఆలూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త**

సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ లలితాదేవి కోరారు. శుక్రవారం ఆలూరు మండలం అరికెరతండా, కొత్తపేట గ్రామాల్లో నాటుసారా నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సారా వృత్తి మానుకుని ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకుని పిల్లలను బాగా చదివించి బంగారు భవిష్యత్తును అందించాలని సూచించారు



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న.. ఎంఎల్ఏభూమా అఖిలప్రియ

**రుద్రవరం, మార్చి 28, ప్రభాతవార్త**

రుద్రవరం మండలం చిలుకలూరు గ్రామటిడిపి మైనార్టీ నాయకులు ముల్లరజాక్ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఇఫ్తార విందు ఏర్పాటుచేశారు. రజాక్ ఆహ్వానం మేరకు ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమా అఖిలప్రియ ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులతో కలసి కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జమ్ కేర్ కామినేని హాస్పిటల్‌లో క్లిష్టమైన భుజం మార్పిడి.. ఆపరేషన్ విజయవంతం

**కర్నూలు హాస్పిటల్, మార్చి 28, ప్రభాతవార్త:** నగరంలోని జమ్ కేర్ కామినేని హాస్పిటల్‌లో క్లిష్టమైన భుజం మార్పిడి ఆపరేషన్ విజయ వంతంగా చేశామని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ రవిబాబు తెలిపారు. నంద్యాల జిల్లా గాజులపల్లెకు చెందిన జయమ్మ అనే పెషెంట్‌కు గత సంవత్సరం జమ్‌కేర్ కామినేని హాస్పిటల్‌లో మోకాలు మార్పిడి చేశామని ఆమెకు ఆరు నెలల నుండి కీళ్ళ నొప్పులు అధికమై చేయి కూడ ఎత్తలేని పరిస్థితుల్లో ఆసుపత్రిలోచేరిందని ఆమె ఎంఆర్ఐ, ఎక్స్‌రే అన్ని



రకాల టెస్టులు చేసిన అనంతరం కుడి భుజం ఎముకలు పూర్తిగా అరిగిపోయినట్లు నిర్ధారణ జరిగిందని ఈ వ్యాధిని ఆంకలోసిస్ అంటారని దీనికి ఉత్తమ చికిత్స భుజం మార్పిడి చేయమేనని భుజం మార్పిడి చాల క్లిష్టమైందన్నారు. ఈ ఆపరేషన్ హైదరాబాద్, బెంగుళూరు తదితర ప్రాంతాల్లో మాత్రమే చేస్తారని ఈ ఆపరేషనన్ ఇప్పుడుకర్నూలు నగరంలో జమ్‌కేర్ కామినేని హాస్పిటల్‌లో చేశామని డాక్టర్ రవిబాబు తెలిపారు. క్లిష్లమైన భుజం మార్పిడి ఆపరేషన్ విజయ వంతంగా చేసినందుకు డాక్టర్ చంద్రశేఖర్, డా.బాల మురళీకృష్ణ, డా.రాంమోహన్‌రెడ్డి, డా.రాఘవేంద్ర, డా.ఆదిత్య, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ గణేష్, నదీం, క్రిష్ణవేణి, ఆపరేషన్ చేసిన రవిబాబుకు అభినందలు తెలిపారు. డాక్టర్ రవిబాబు గురించి క్లుప్తంగా చెప్పాలంటే డా.రవిబాబు ఎంబిబిఎస్ ఎంఎస్, కర్నూలు నగరంలోని మెడికల్ కళాశాలలో చదివారు. ఫెలోషిప్ స్పోర్ట్స్ ఇంజూరీష్ అర్థోప్లాస్టి బెంగుళూరు, కేరళలో పూర్తిచేశారని అబ్జర్వర్‌షిప్ జర్మనీ, సింగపూర్‌లో చేశామని ఇప్పుడు కర్నూలు నగరంలో జమ్‌కేర్ కామినేని ఆసుపత్రిలో అత్యుత్తమ సేవలు అందజేశారన్నారు.

## నేడే మండల సర్వసభ్యసమావేశం

**క్రిష్ణగిరి, మార్చి28, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యలయంలో శనివారం మండల సర్వసభ్యసమావేశం జరుగునని మండల యం.పి.డి.ఓ మెహన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంనకు మండలస్థాయి అదికా రులు, సర్పంచులు, యం.పి.టి.సిలు తప్పక హాజరు కావాలన్నారు. గ్రామాల్లో ఏమైన సమస్యలుంటే సభలో తెలియజేస్తే వాటిని ఉన్నాతాదికారులకు తెలియజేసి పరిష్కరిస్తా మన్నారు. ఈ సమావేశంనకు అందరు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## త్రైత్త సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్ అవిష్కరణ

**ఆళ్లగడ్డ, మార్చి 28, ప్రభాతవార్త:** త్రైత సిద్ధాంత వారి శ్రీవిశ్వవసు నామ సంవత్సరం త్రైతశకం 47వ సంవత్సరం తెలుగు ఉగాది క్యాలెండర్ అవిష్కరణ త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరీ దివ్య ఆశీస్సులతో ఆళ్లగడ్డ మండల కేంద్రంలో త్రైత సిద్ధాంత ప్రబోద సేవా సమితి



ఇందూ జ్ఞానవేదిక కోవెలకుంట్ల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ ఎస్ఐ నగినా, తహశీల్దార్ జ్యోతికుమారిలు విడి విడిగా అవిష్కరించారు. అనంతరం త్రైత శకం తెలుగు క్యాలెండర్‌ను పోలీసులకు, రెవిన్యూ కార్యాలయ సిబ్బందికి, ఆళ్లగడ్డ స్టేట్ బ్యాంకు వారికి, హెడ్ఎఫ్ బ్యాంకు వారికి, అగ్నిమాపక దళ సిబ్బందికి అందించారు. ఈసందర్భంగా ఎస్ఐ నగినా మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద యోగీశ్వర్లు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచికలో ఎన్నో భగవద్గీత వచనాలు జోడించి ప్రతిఒక్కరికి సరళమైన బాషలో అర్థమయ్యేవిధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈకాలసూచికల్లో చాల విశేషాల్లో ఆత్మజ్ఞానం తెలుగు పండుగల విశిష్టత మరియు తెలుగు నెలల విశిష్టత త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకములసారంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కారమార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రభోదసేవా సమితి ఇందు జ్ఞాన వేదిక కోవెలకుంట్ల కమిటీ అధ్యక్షుడు సభ్యులు జనార్ధన్, బి వెంకటసుబ్బయ్య, ఎన్ సుబ్బరాయుడు, జె మౌలాలి, పి రాముడు, ఎం సి సుబ్బరాయుడు, ప్రొద్దుటూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వో పై దాడి

**- దాడికి పాల్పడిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని వీఆర్వో ఫిర్యాదు**

**సిబెళగల్, మార్చి28, ప్రభాతవార్త:** సిబెళగల్ గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు పై ఒ వ్యక్తి దాడికి పాల్పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వీఆర్వో వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు ప్రస్తుతం మండలంలోని సిబెళగల్ గ్రామం నందు భూ రీ సర్వే జరుగుతుందని తాను ఉదయం 10గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసుకుంటుండగా సిబెళగల్‌కు చెందిన



సి.బి.ఆదిత్య రెడ్డి తండ్రి సి.బి.లక్ష్మికాంతరెడ్డి ఆన్‌లైన్ చేసుకోవడానికి దరఖాస్తు చేసుకోకుండానే నా దగ్గరకు వచ్చి ఎందుకు ఆన్‌లైన్ చేయవు నాకు అని నా పై దాడికి పాల్పడడంతో తలకు బలమైన రక్త గాయమైందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి పై దాడికి పాల్పడడమే కాకుండా విధులకు ఆటంకం కలిగించినందుకు అతని పై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవానికి ఏర్పాట్లు

**కొలిమిగుండ్ల, మార్చి28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని టీడీపీ నాయకులు శుక్రవారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవానికి జెండావిష్కరణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మరియు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సూచనల మేరకు జెండావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు టీడీపీ నాయకులు తెలియజేశారు. జెండావిష్కరణ కార్యక్రమానికి మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి పాల్గొంటున్నారని ఈ సందర్భంగా గ్రామ టీడీపీ నాయకులు తెలియజేశారు.

## తాగునీరు అందించడంలో విఫలమైన నగరపాలక మండలి

**కర్నూలు మున్సిపల్, మార్చి 28, ప్రభాతవార్త:** గత మూడు నాలుగు రోజులుగా ఖల్ల వీదిలో తాగునీరు సప్లయి కావడం లేదని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి షరీఫ్ తెలిపారు. ముస్లిం మైనార్టీలు అత్యధికంగా నివసించే రెండవ వార్డు ఖల్ల వీధిలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుభ్రత, పరిశుభ్రత పాటిస్తు నమాజులు, ఒక్కపొద్దులో ఉండే ఈ రంజాన్ మాసంలో పవిత్రమైన చివరి శుక్రవారం తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని గత మూడు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. పండుగ సందర్భంగా పన్నులు కట్టలేమని తర్వాత కడతామని చెబితే వినకుండా నగరంలో కొళాయిలు కట్‌చేస్తున్న అధికారులకు కనీసం తాగునీరు సప్లయి చేయాలనే చిత్తశుద్ధిలేదా అని ప్రశ్నించారు. ఈసమస్యపై రెండురోజులుగా ఏఈకి తెలియపరిచినప్పటికి ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. నగరంలోనే ఈపరిస్థితి ఉంటే శివారు ప్రాంతాల్లో పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. అనంతరం కమిషనర్ ఎస్ రవీంద్రబాబుతో ఫోన్ సంప్రదించడం జరిగిందని కమిషనర్ మాట్లాడుతూ తగిన చర్యలు తీసుకొని మంచినీటి సరఫరా కోసం ప్రయత్నిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో శాలిబి, ఖాజాబి, రుక్సానా, షేకున్‌బి, నూర్జహా తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా ద్వారా సాగునీటి సమస్యను పరిష్కరించండి

**- సీపీఎం నాయకులు**

**దేవనకొండ, మార్చి28, ప్రభాతవార్త;** హంద్రీనీవా పెండింగ్ పనులు పూర్తి చేసి పంట కాల్వల నిర్మాణం చేపట్టాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం



పార్టీ జిల్లా నాయకులు బి.వీరశేఖర్ మాట్లాడుతూ పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో మండంలోని రైతులకు సాగునీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. గుండ్లకొండ వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు కాలువను తీసుకోవడం ద్వారా మండలంలోని మరో 10 వేల ఎకరాలకు సాగునీరు, చెరువులకు నీరు మళ్లించుకోవచ్చున్నారు. ఈ దిశగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## మహానంది ఎంపిక పట్ల హార్షం


**ఆలూరు, మార్చి 28, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ సంయుక్త కార్యదర్శిగా గుడిసె మహానందిని ఎంపిక చేయడం పట్ల మాల మహానాడు సంఘం నాయకులు హార్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో వీరేష్, భరత్, మాట్లాడుతు దళిత సంక్షేమం కోసం పోరాడాలని, దళితులకు సంక్షేమ



పథకాలు కొనసాగేలా చూడాలని, అలాగే రోజు ఎక్కడో చోట దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని వారు కోరారు. వైకాపా రాష్ట్ర అనుభంధ కమిటీలో మహానందికి చోటు కల్పించిన వైకాపా అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే బుషినే విరుపాక్షికి ఇతర నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలహానాడు సంఘం నాయకులు భహారి, రాజు, తిప్పన్న, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి

**ఆలూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :** నాయిబ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలని నాయిబ్రాహ్మణ సంఘం జిల్లామాజీ అధ్యక్షులు అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక మంగళ ఆంజనే యస్వామి ఆలయంలో నాయిబ్రాహ్మణసంఘం ఆలూరు పట్టణ అధ్యక్షులుగా ఎం.శ్రీనివాసులు, హాలహర్వి మండలంం గూళ్యం గ్రామ అధ్యక్షులుగా సోమేష్‌ను



ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. నాయి బ్రాహ్మణ సంఘ అభివృద్ధికి కృషిచేస్తామని ఎన్నికైన వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రామాంజినాయులు, నాయకులు ధనుంజయ, సోమశేఖర్, నెట్టప్ప, గణేష్, తదితరులు పాల్గొన్నారు

## జ్యోతిర్లింగాలకు మండల ప్రత్యేక పూజలు

**ఆస్పరి, మార్చి 28, ప్రభాతవార్త:** మండల పరిదిలోని శంకరబండ గ్రామ సమీపంలో ఉన్న రామతీర్థం కొండపై కొలువైన వేదమాత గాయత్రీదేవి ప్రాంగణంలో కొలువైన జ్యోతిర్లివగాలు, అభయాంజనేయస్వామి, బసవన్నలు, అమ్మవారి ధ్వజస్థంబానికి మండల ప్రత్యేక పూజలు జరిగాఇ. శుక్రవారం మండల పూజ కావడంతో వేదపండితులు అనిల్‌కుమార్‌శర్మ, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జ్యోతిర్లింగాలకు అభయాంజనేయస్వామికి, బసవన్నలకు, ధ్వజస్థంభానికి ప్రత్యేక పంచామృతా అభిషేకాలు అలంకరణ పూజలు చేశారు. అనంతరం హోమం, పూర్ణాహుతి, మహామంగళారతులను నిర్వమించారు. అమ్మవారి ఆశ్రమంలో భక్తులకు అన్న వితరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో దేవాలయ ప్రాంతమంత



శివనాస్మరణతో మారు మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రూపామోహన్‌శర్మ, పరమారెడ్డి, దత్తాత్రేయరెడ్డి, బసవరాజు, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రుణాలు సకాలంలో చెల్లించండి

**క్రిష్ణగిరి, మార్చి28, ప్రభాతవార్త :** కోపరేటివ్ బ్యాంకులో రుణాలు తీసుకొన్న తీసుకున్న రైతులు రుణాలు సకాలంలో చెల్లిం చి వడ్డీ రాయితీ పొందాలని కోయిలకొండ సోసైటీ సి.ఇ.ఓ రమేశు శుక్రవారం తెలిపారు. ఈ సోసైటీ నందు 1050 మంది రైతులకు 38.5 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రుణాలను మార్చి31 లోపు చెల్లించాలన్నారు. లేదంటే అపరాధ వడ్డీతో కట్టాల్సి ఉంటుదన్నారు. రైతులు దీనిని గమనించి రుణాలు చెల్లించాలన్నారు.

## అవోపా ప్రెసిడెంట్ శ్రీనాథ్‌గుప్తాకు బంగారు నంది అవార్డు

**- అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన అవోపా సభ్యులు**

**ఆదోనిలీగల్, మార్చి28, ప్రభాతవార్త;** ప్రముఖ సంఘ సేవాకర్త వంకదారు శ్రీనాథ్‌గుప్తాకు బంగారు నంది అవార్డు వరించింది. ఆదోని పట్టణవాసి, ఆదోని పట్టణ ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) అధ్యక్షులు, భారతసేవా రత్న అవార్డు గ్రహీత అయిన డా.వంకదారు శ్రీనాథ్‌గుప్తాకు బంగారు నంది అవార్డు రావడం పట్ల అవోపా సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారిచే జాతీయ పురస్కారాల్లో భాగంగా ఉత్తమ సంఘంసేవ విభాగంలో ఉత్తమ ఎన్‌జీవోగా అవోపా మరియు ఉత్తమ ఎన్‌జీవో సంఘం (అవోపా) ప్రెసిడెంట్ డా.వంకదారు శ్రీనాథ్‌గుప్తాను ఎంపిక చేస్తూ బంగారు నంది అవార్డుకు ఎంపిక చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వద్ద గల బీఎం బిర్లా సైన్స్ మ్యూజియంలో భాస్కర ప్యాలెస్‌లో సంస్థ ఎండీ, వర్ధమాన నటి, నిర్మాత శిరీషరెడ్డి, ప్రముఖ సినీ నటులు బాబూమోహన్, ప్రముఖ చలనచిత్ర నిర్మాత రామ సత్యనారాయణ, ప్రముఖ డైరెక్టర్ రుద్ర శ్రీనివాస్, వర్ధమాన సినీ నటులు జెమినీ సురేష్, సూర్య, ప్రీతిసింగ్ తదితరుల సమక్షంలో అవార్డును అందుకోవడం జరిగిందని అవార్డు గ్రహీత శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. అవార్డు రాకతో తనకు మరింత బాధ్యత పెరిగిందని, ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుకెళ్తానని ఆయన తెలిపారు. తన సేవలను గుర్తించి అవార్డు ప్రకటించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముగిసిన తిరుమల తిరుపతి ధార్మిక కార్యక్రమాలు

**కొలిమిగుండ్ల, మార్చి28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని రాఘవరాజుపల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. ఈ ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన, హోమం, భగవనామస్మరణ ముక్తికి సోపనమని సకల కలుషితాల నుంచి



దూరం చేస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానం హిందు ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ నిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలియజేశారు.

## పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా ఆలంకొండ నబిసాహెబ్

**క్రిష్ణగిరి, మార్చి28, ప్రభాతవార్త :** పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా సీనియర్ టి.డి.పి నాయకులు ఆలంకొండ యస్.కె నబిసాహెబ్‌ను టి.డి.పి అదిష్టానం ఎంపిక చేసినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టికి చేసిన సేవకు గుర్తింపుగా పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంకుమార్ చొరవతో తనకు ఈ పదవి వచ్చినట్లు తెలిపారు. పదవి వచ్చినందుకు కె.యి కుటుంబానికి కృతజలు తెలియజేశారు. ఈ ఎంపికకు సహకరించిన పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, వెల్దుర్తి మండల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజలు



తెలియజేశారు. ఈ పదవి మండలానికి రావడం ప ట్ల మండల టి.డి.పి అధ్యక్షుడు కటారుకొండ మఠ్రిశ్రీరాములు, కార్యదర్శి మాదపురం గురుస్వామి, తెలుగు యువత అధ్యక్షులు బొంతిరాళ్ల రఫిసాహెబ్, కర్నూలు పార్లమెంట్ లీగల్ సెల్ అడ్వకేట్ ప్రసాదు అభినందనలు తెలియజేశారు. అలాగే మండలంలోని టి.డి.పి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## పాస్టర్ ప్రవీణ్ మరణంపై విచారణ జరిపించాలి

**ఆలూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త**

క్రైస్తవ బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ప్రభుత్వం విచారణ జరిపించాలని యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆలూరు తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు మారెన్నపాల్, శ్యాంబాబులు డిమాండు చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక సిఎస్ఐ చర్చి వద్ద ప్రవీణ్‌ను హత్యచేసిన వారిని శిక్షించాలని డిమాండు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈనెల 31న ఆదోనిలో భారీ బహిరంగసభను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు యేసన్న, విజయ్, రాజేష్, పాల్, బేనెహోర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సుంకులమ్మ ఆలయంలో జరిగే ఉగాది సంబరాలను విజయవంతం చేయండి

**వెల్దుర్తి, మార్చి28, ప్రభాతవార్త :** ప్రతి ఏడాది ఉగాది పర్వదినాన అత్యంత భక్తిశ్రద్ధలతో వెల్దుర్తి వడ్డగేరి సుంకులమ్మ ఆలయంలో నిర్వహించే సంబరాలను విజయవంతం చేయాలని వడ్డెరసంఘం నాయకులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల పాటు బోణాల ఉత్సవం ఉంటుందన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ వడ్డెర కులస్తులు ఈ బోణాల ఉత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వచనాలు పొందాలని వారు కోరారు.



## బాలికల విద్యను ప్రోత్సహిస్తూ స్కాలర్‌షిప్‌లు మంజూరుపై హార్షం

**వెల్దుర్తి, మార్చి28, ప్రభాతవార్త :** బాలికల విద్యను ప్రోత్సహిస్తూ స్కాలర్‌షిప్‌లు మంజూరుపై వెల్దుర్తి బిసి బాలికల వసతిగృహ వార్డెన్ శైలజ హార్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్త బాలికల విద్యను ప్రోత్సహించడానికి యునైటెడ్ వే ముంబై అనే ఎన్జీవో సంస్థ వెల్దుర్తి జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో ప్రతిభ ఉన్న విద్యార్థినీలను గుర్తించి వారికి స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసింది. ఇందులో భాగంగా బిసి బాలికల వసతిగృహంలో



దాదాపు 25 మందికి స్కాలర్‌షిప్‌లు మంజూరు అయ్యాయి. వారిలో పదోతరగతి విద్యారినీలకు 14మందికి ఒక్కొక్కరికి రూ.20వేలు, తొమ్మిదోతరగతి చదువుతున్న 11 మందికినగదు ఒక్కొక్కరికి రూ.15వేలు వారి బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయని వార్డెన్ శైలజ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆ ఎన్జీవో సంస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపింది. విద్యార్థినీలను ఆమె అభినందించింది.

## పరీక్షా కేంద్రాని పరిశీలించిన డిప్యూటీ డిఇఓ

**రుద్రవరం, మార్చి 28, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరంలోని పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఉప విద్యాశాఖాధికారి శంకరప్రసాద్ శుక్రవారం పరిశీలించాఉ. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల పరీక్షా కేంద్రంలో విద్యార్థులు రాస్తున్న పదవతరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించామన్నారు. ఎలాంటి



అవతవకలు లేకుండ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. ఈయన వెంట నంద్యాల డిప్యూటీ తహశీల్దారు రామసంజీవరావు, ఎంఇఓ వీరరాఘవయ్య, పరీక్షా కేంద్రాల చీఫ్‌లు అనురాధ, బాలగురప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జామియా మసీదుకు నూతన కమిటీ

**ప్యాపిలి మార్చి 28 ప్రభాతవార్త:** ప్యాపిలి పట్టణంలోని జామియా మసీదుకు నూతన కమిటీని శుక్రవారం మైనార్టీ నాయకులు ఖాజా పీర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. గౌరవ సలహాదారునిగా ఖాజాపిర్, అధ్యక్షులుగా మాబు సాహెబ్, ఉపాధ్యక్షులుగా జహంగీర్, సెక్రటరీగా మహబూబ్ బాషా, జాయింట్ సెక్రెటరీగా కరెంట్ భాష ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అదే విధంగా 16 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చేశారు. గౌరవ సలహాదారులు ఖాజాపిర్, అధ్యక్షులు మాబు సాహెబ్



మాట్లాడుతూ ముస్లింల సహాయ సహకారాలతోజామియా మసీదు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ముస్లిం సోదరులు సమస్యలను తమ దృష్టికి తీసుకుని వస్తే అందరి సహకారంతో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. జామియా మసీదు అభివృద్ధికి ముస్లింలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు...

## డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల 18 గొర్రెలు మృతి...

**పాణ్యం మార్చి 28 ప్రభాతవార్త :** డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల 18 గొర్రెలు మృతి చెందినట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయక కార్యదర్శి టి రామచంద్రుడు అన్నారు శుక్రవారం మృతి చెందిన గొర్రెలను ఆయన పరిశీలించారు బలపనూరు నుంచి కౌలురు రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగిందని అన్నారు దీనికి కారణం బస్సు డ్రైవర్ అతివేగమని అన్నారు నష్టపోయిన గొర్రెలు విలువ దాదాపు రెండు లక్షల దాకా



ఉంటుందన్నారు గొర్రెల మేకల పెంపకం దారులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు పిన్నాపురం కొండ జూటూరు గ్రామాలకు చెందిన గొర్రెల కాపరులను ఆదుకోవాలన్నారు బాధితులకు జీవనోపాధి కోసం గొర్రెలు తప్ప ఇలాంటి ఆస్తులు లేవన్నారు ఉన్న కొద్దిపాటి భూమిని సోలార్ అవసరాల కోసం తీసుకోగా బతుకుదెరువు కోసం గొర్రెలు పెట్టుకొని జీవిస్తున్నారని అన్నారు ఈ ప్రమాదంపై విచారణ జరిపి చనిపోవడానికి కారణమైన డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని వారికి నష్టపరిహారం ఇప్పించాలని పశుసంవర్ధన్ శాఖ ద్వారా వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్ గొర్రెల కాపలదారులు శ్రీరాములు వెంకటకృష్ణ సుధాకర్ ధనికొండ తదితర గొర్ల కాపదార్లు పాల్గొన్నారు

## మిత్రుడికి అప్న హస్తం..

**: చిన్న నాటి మిత్రుడికి అండగా పూర్వ విద్యార్థులు**


**హోళగుంద మార్చి 28 ప్రభాతవార్త :** తమతోపాటు కలిసి చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో భాదపడుతున్న విషయాన్ని తెలుసుకుని తోటి మిత్రులు రూ.41000 వేల ఆర్థిక సహాయాన్ని అందించి నీకు మేమున్నామన్న భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుళగుంద మండల పరిధిలోని మార్లమాడికి గ్రామానికి చెందిన రామాంజి క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్న



విషయం తెలుసుకున్న 2006 బ్యాచ్ మిత్రులు కలిసి ఇచ్చిన నగదును శుక్రవారం కర్నూల్ లోని అస్పత్రిలో పెద్దహ్యాట మల్లయ్య, చిన్న మల్లయ్య, తిమ్మారెడ్డి, సుధా, ద్యావన్న తో పాటు కలిసి రామాంజి కుటుంబ సభ్యులకు రూ.41000 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మిత్రుని కుటుంబానికి 2006 పదవతరగతి పూర్వ విద్యార్థులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. డాక్టర్ తో మాట్లాడి రామాంజి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మిత్రుడు త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

## భక్తిశ్రద్ధలతో సత్తామి

**హోళగుంద మార్చి 28 ప్రభాతవార్త :** హోళగుంద లో అహలే హదీస్, అహలేసున్నట్, తబిలిక్, రాజా నగర్ దూదేకుల మసీదులలో బడేరాత్ (నాలుగో రాత్రి) లను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. సత్తామి (బడే రాత్ )సందర్భంగ ముస్లిం సోదరులు, మహిళలు, చిన్నారులు సైతం రాత్రంతా నమాజులు చేసి కురాన్ చదివారు. ఆయా మసీదులలో మౌల్వీలు రంజాన్ మాసం పవిత్రత, కురాన్ గొప్పతనం, దైవ ప్రవక్త సందేశాన్ని చదివి వినిపించారు, ముస్లిం సోదరు లు అధికంగా పేద ప్రజలకు దానధర్మాలు చేసి ఆదుకోవాలని అదే పెద్ద పుణ్యఫలం అన్నారు. శాలి మసీద్, రాజా నగర్, త బ్లిక్ మసీదులను మసీద్ కమిటీ నిర్వాహకులు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. బడే రాత్ సందర్భంగా కమిటీ నిర్వాహకుడు స్వీట్లు, పాయాసం, ఫిర్నీలను పంపిణీ చేశారు. సంవత్సరం జరిగే లెక్క పాత్రాలను మసీదులలో చదివారు. అలాగే మోల్ వీలు, మోజన్ల జీతభత్యాలను, కొత్త దుస్తులను కమిటీ ద్వార అందించి అభినందించారు. ప్రపంచ మానవాళి



ఆయురారోగ్యం, వర్షం, ప్రపంచ శాంతి కోసం ప్రార్ధన చేశారు. బడే రాత్రులలో మసీదు ముసవల్లీలు, మోల్ వీలు, మోజంలు, సోదరీ ,సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బడే రాత్ పండుగలు సోదరులు ఘనంగ ఆచరించారు

## నియోజకవర్గం అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దు

**ఆలూరు, మార్చి 28, ప్రభాతవార్త:** నియోజకవర్గం అభివృద్ధి వైసిపి నాయకులు అటంకం కలిగించవద్దని సహకరిస్తే బాగుంటుందని, వైసిపి సర్పంచ్, ఎంపి టీసీలు అడ్డంకిగా మారవద్దని ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి వెంకప్ప తెలిపారు. శుక్రవారం ఐటిసెల్ ఇంచార్జ్ రంజిత్ స్వగృహాంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో రూ.40కోట్ల మేర అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అభివృద్ధి సహాకరించక పోతే సర్పంచ్‌ల చెక్కు పవర్ చేయిస్తామని హెచ్చరించారు. త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక నిధులు కేటాయింపు కోసం ఇటీవలే ఓర్వకల్లుకు వచ్చి రాష్ట్ర డిప్యూటి సి.ఎం.పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు. ఆలూరు ప్రభుత్వ ఆరంభానికి కూడా సంభంధిత అధికారులతో చర్చిస్తామన్నారు. దేవనకొండ మండలం తెర్నెకల్ గ్రామంలో రూ.2 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందన్నారు. ఇప్పటికే పల్లె పండుగ నిద్ర ద్వారా గ్రామంలో సిసి రోడ్లు, గోకులం షెడ్ల నిర్మాణం కూడా పూర్తి అఇందని, ఎన్.డి.ఏ.కూటమి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. సమావేశంలో నాయకులు చత్రపతి, శేఖర్, భాషష, మున్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**- ఎంపీడీఓ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలియజేసిన సీపీఎం నాయకులు**

**దేవనకొండ, మార్చి28, ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను అధికారులు పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, ప్రజల నీటి కష్టాలు అధికారులకు పట్టడం లేదని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బి.వీరశేఖర్, మండల కమిటీ సభ్యులు అశోక్, సూరిలు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ముందు వారు బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని బండగట్టు, వెంకటాపురం, మాదాపురం, బుర్రకుంట, తెర్నెకల్ తదితర గ్రామాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.పి.రాముడు, నగేష్, అస్లాంబాషా, పాండు, నాగేంద్ర, హుసేన్‌పీరా, బలరాముడు, కౌలుట్ల, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యం మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా దుర్వేసి అంగజాల గీతాయాదవ్

**గడివేముల, మార్చి28, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని దుర్వేశి గ్రామనివాసి పాణ్యం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కృష్ణయాదవ్ సతీమణి అంగజాల గీత యాదవ్‌కు పాణ్యం మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం టీడీపీ సీనియర్ నాయకులు, బీసీ సెల్ అధ్యక్షులు కృష్ణయాదవ్ మాట్లాడుతూ టీడీపీ పార్టీ అంటే బీసీల పార్టీ అని, పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తను టీడీపీ పార్టీ గుర్తిస్తుందన్నారు. 1983లో టీడీపీ పార్టీని మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరమారావు ప్రారంభించారన్నారు. అప్పటి నుంచి



నేటివరకు పార్టీలో బీసీలకు తగిన గుర్తింపు లభించిందన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరిగే పార్టీ అంటే టీడీపీ పార్టీ అని చెప్పారు. టీడీపీలో మేము చేసిన సేవలను గుర్తించి మా కుటుంబానికి పాణ్యం మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా ఎంపిక చేసినందుకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డికి, సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కేజీబీవీలు..బాలికలకు వరం

- ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ
- ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు కోర్సులు
- కార్పొరేట్‌కు ధీటుగా మౌలిక వసతులు

**హాలహర్వి, మార్చి28, ప్రభాతవార్త;** బాలికలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయాల(కేజీబీవీ)ను ఏర్పాటు చేసింది. జిల్లాలోని కేజీబీవీలను సమగ్ర శిక్ష అభియాన్ పర్యవేక్షిస్తుంది. పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ పాఠశాలలో ప్రవేశాలు పొందడం పేద విద్యార్థులకు వరంలాంటిదని విద్యావేత్తలు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే... కర్నూలు జిల్లాలోని 26 మండలాల్లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో ప్రవేశాలకు జిల్లా అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలు, అనాథ బాలికల చదువుకు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు బాసటగా నిలుస్తున్నాయి. ఉచిత వసతితో పాటు భోజనంతో కూడిన విద్యను అందిస్తున్నాయి. తాజాగా కేజీబీవీలో 6వ తరగతితో పాటు ఇంటర్ ప్రవేశాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభమయ్యింది. అర్హులైన బాలికలు 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు.

**- జిల్లాలో ఇలా...**

కర్నూలు జిల్లాలోని 26 మండలాల్లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో సీట్ల భర్తీలో నిబంధనల మేరకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కేటగిరీ వారీగా ప్రాధాన్యత ఇస్తారు. ప్రస్తుతం 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు మొత్తం సీట్లు భర్తీ చేస్తారు. 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్లకు అడ్మీషన్లు ఉంటాయి. ఒకో్క తరగతికి 40 సీట్లు చొప్పున కేటాయించారు. దరఖాస్తులను హెచ్‌టీటీపీఎస్‌://ఏపీకేజీబీవీ డాట్ ఏపీసీఎఫ్ ఎస్ఎస్ ఇన్ వెబ్‌సైట్‌లో పొందవచ్చు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుంది.



**- కస్తూర్బా పాఠశాల ప్రత్యేకత ఇది**

కస్తూర్బా పాఠశాలల్లో చేరిన బాలిక విద్యార్థినీలకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అందిస్తారు. మెరుగైన వైద్య సదుపాయాలు, వృత్తి విద్యతో శిక్షణ అందిస్తారు. చదువుతోపాటు టైలరింగు, ఎంబ్రాయిడరీ, నృత్యం, సంగీతం వంటి వాటిని నేర్పిస్తారు. తరగతి గదిలో ఎల్‌సీడీ ప్రొజెక్టర్లు, డీవీడీ ప్లేయర్‌లు ద్వారా విద్యాబోధన ఉంటుంది. ఉచిత భోజన సౌకర్యాలు కల్పిస్తారు.

**పురోగతికి సోపానం-** పద్మావతి, ఎస్‌ఓ, కేజీబీవీ, హాలహర్వి

జిల్లాలోని కేజీబీవీలు పేద విద్యార్థినీల పురోగతికి సోపానాలు. కేజీబీవీలో ప్రవేశాలకు అడ్మిషన్‌లకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. అర్హులైన విద్యార్థినీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి.

**నిరంతరం పర్యవేక్షణ-** శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ, హాలహర్వి

కస్తూర్బా పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన సాగుతుంది. మౌలిక సదుపాయాలు విద్యార్థినీలకు స్మార్ట్ డిజిటల్ తరగతుల ద్వారా బోధన ఉంటుంది. బాలికలకు భరోసాగా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాం.

## రూ.10,34,054ల సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణి

- ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితకుటుంబాలకు భరోసా : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**పాములపాడు (రూరల్), మార్చి28, ప్రభాతవార్తః**



ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.10,34,054 ల చెక్కులను పంపిణి చేశారు. మద్దూరు గ్రామంలో జడల్ నాయక్ కుటుంబానికి రూ.20,524ల చెక్కు పంపిణి చేశారు. వేపెంట గ్రామంలో ఎం సుచిత్ర కుటుంబానికి రూ.40 వేల చెక్కును, లింగాల గ్రామంలో పూజల స్వాములకు రూ.48,245లు, పాములపాడు గ్రామంలో జిఎం రవికి రూ.6,20,800లు, రుద్రవరం గ్రామంలో ఈడిగ నాగలింగన్నకు రూ.3,04,484లు చెక్కులు పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2025 సంవత్సరంలో సిఎం రిలీఫ్ ఫండ్ మొదటి సంతకంతో రూ.24 కోట్ల రూపాయల సహాయనిధికి మంజూరు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.1600 మంది లబ్దిదారులు లబ్దిపొందుతున్నారన్నారు. ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతుందన్నారు. ఈసహాయ నిధి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిడిపి తాలూక నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి మండల నాయకులు తిమ్మారెడ్డి, హరినాథ్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, మధుసూధన్‌రావు, శివశంకర్‌స్వామి, లిగేశ్‌గౌడ్, నబీరసూల్, సురేష్, ఉపేంద్ర, కృష్ణయ్య, సరపంచ్ బాలమల్లేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ మాణిక్యమ్మ, మేకల భాస్కర్, వివిధశాఖల మండలస్థాయి అధికారులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రెయిన్‌బో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

- సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న విద్యార్థులు
- విద్యార్తులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే పాఠశాల లక్ష్యం : కరస్పాండెంట్

**పెద్దకడుబూరు, మార్చి 28, ప్రభాతవార్త**




మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఉన్న రెయిన్‌బో పాఠశాల 8వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం విద్యార్థుల ఆటపాటలతో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలను పాఠశాల డైరెక్టర్ రంగారెడ్డి,కరస్పాండెంట్ గోవిందరెడ్డిల ఆద్వర్యంలో నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి,ఎంపిపి శ్రీవిద్య, మాజీ ఎంపిపి శశిరేఖ్య,విరుపాక్షిరెడ్డి,వైసిపి మండల కన్వినర్ రామ్మోహన్‌రెడ్డి,బూత్ కమిటీ తాలుక అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పాఠశాలలో చదువుకున్నవిద్యార్థులు ఆయా గీతాలకు చేసిన నృత్యాలు అతిథులు,విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో రెయిన్‌బో పాఠశాల ఏర్పడిన తక్కువ సమయంలోనే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుండడం అభినందనీయమన్నారు. పాఠశాల కరస్పాండెంట్ గోవింద్‌రెడ్డి చిన్న వయసులోనే పాఠశాల స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందించడం శుభపరిణామమన్నారు. పాఠశాల ఇంకా అభివృద్ధి చెంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని వారు కోరారు. పాఠశాల కరస్పాండెంట్ గోవింద్‌రెడ్డి మాట్లాడుతూ గత 8సం॥లుగా ఇతర గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు రెయిన్‌బో పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని విద్య అందించే విషయంలో ఎక్కడ రాజీ పడకుండ ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయుల చేత పిల్లలకు విద్యను అందిస్తున్నామని విద్యార్థులకు ఉత్తమ క్రమశిక్షణతో వారిని బావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ పాఠశాల లక్ష్యమన్నారు. ఇందుకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30, 31 తేదిలలో ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు అందిస్తాం

**ఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారి అబ్దుల్‌కరీం**

**ఆత్మకూరు,మార్చి28,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఈనెల 30, 31వ తేదిలలో ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు అందించే విదంగా ఉత్తర్వులు రావడం జరిగిందని ఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారి అబ్దుల్ కరీం శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఉగాది పండుగ సందర్బంగా ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు అందించే విదంగా కార్యాలయం పనిచేస్తుందని వివరించారు. రాష్ట్ర స్టాంప అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ అధికారిణి ఇచ్చిన ఆదేశాలతో రెండు రోజుల పాటు కార్యాలయం ద్వారా ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు అందిస్తామని వివరించారు. ఈసేవలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని తెలిపారు.

## మౌళిక వసతులపై నివేదికలు తయారు చేయండి

- డిఈఓకు రాఘవేంద్రరెడ్డి ఆదేశాలు



**మంత్రాలయం,మార్చి 28,ప్రభాతవార్త:** వచ్చే విద్యా సంవత్సరానికి నియోజకవర్గంలోని పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించేందుకు విద్యాధికారులు నివేదికలు సిద్ధం చేయాలని డిటిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.శుక్రవారం మాధవరంలోని పార్టీ కార్యాలయంలో డిఈఓ శ్యామ్యూల్ రాఘవేంద్ర ఒడ్డిని మార్యద పూర్వకంగా కలిశారు.జీఓ నంబర్ 117ను ప్రభుత్వం రద్దు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి విద్యాధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని కౌతాళం,కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయంతదితర నాలుగు మండలాల్లోని పాఠశాలలకు తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహారీగోడల నిర్మాణం తదితర మౌళిక వసతుల కల్పనకు నివేదికలు తయారు చేయాలన్నారు.ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.టీచర్ల కొరతను గుర్తించి పాఠశాలలకు అవసరమైన టీచర్లను నియమిస్తామన్నారు. పాఠశాలలకు మరమ్మతులు అవసరమైతే మరమ్మతులు చేయిస్తామన్నారు.వీరివెంట ఎంఈఓ మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

## అదివారము,సోమవారాలు కూడా రిజిస్టరు సేవలు అందిస్తాం

**నంద్యాల,కోవెలకుంట్ల,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 30,31వ తేదిలో కూడా రిజిష్టకార్యాలయాలు యదావిదిగా పని చేస్తాయని నంద్యాల ,కోవెలకుంట్ల సబ్ రిజిష్టాలు చెప్పారు శుక్రవారము సబ్‌రిజిష్టకు శివకుమారు మాట్లాడుతూ సహజంగా అదివారము తెలుగు సంవత్సరాది పండుగ,అలాగే సోమవారము రంజాన్ పండుగను పురస్కరించుకుని సెలవు ఉండాలి కాని ప్రభుత్వం ఉన్నటుండి అ సెలవులను రద్దు చేస్తూ జివో జారీ చేసిందని చెప్పారు కావున ప్రజలు ఈ అవకాశమును వినియోగించుకోవాలని అయన చెప్పారు

## శ్రీ షిరిడి సాయిబాబా సేవలో బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, మార్చి28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం యాగంటిపల్లె గ్రామ సమీపంలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 16వ వార్షికోత్సవం, సద్గురు సాయి 124అడుగుల సాయిబాబా వారి దివ్యమూర్తి 4వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో పవిత్రోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగానే ఈనెల 23వ తేది నుంచి 30వ తేది వరకు ప్రత్యేక పూజలు, హోమాలు చేస్తున్నారు. సాయి సేవకుల ఆహ్వానం మేరకు బీసీ రాజారెడ్డి శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, సాయి సేవకులు పాల్గొన్నారు.

## పండుగ దినాలలో రిజిస్టర్లు జరుగుతాయి



**నందికొట్కూరు,మార్చి 28,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 30,31, ఉగాది, రంజాన్ పండుగ సెలవుల దినాలలో కూడ నందికొట్కూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం పని చేస్తుందని కావున ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సబ్‌రిజిస్టర్ ఎస్.ఎం.మౌలా తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ప్రభుత్వ ఖజానా కొరకు సెలవు దినాలు అయినప్పటికి రెండు రోజులు పనులు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారి చేసిందని కావున ప్రజలు తమ ఆస్తులను క్రయ విక్రయాలు రిజిస్టర్ చేయించుకోవచ్చునని ఆయన తెలిపారు.

## బాధితులను పరామర్శిస్తున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,మార్చి28,ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గంలోని తుగ్గలి,వెల్దుర్తి, పత్తికొండ,డోన్ మండలాల్లోని గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు,కార్యకర్తలు వివిధ కారణాలతో కర్నూలు ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి శుక్రవారం ఆయా ఆసుపత్రులకు చేరుకుంది.వెల్దుర్తి మండలం సిద్దనగట్టు లోకేష్,రత్నపల్లి లవన్న,పత్తికొండ మండలం హోసూరు రఘునాథరెడ్డి భార్య సునీతమ్మను,డోన్ చంద్రశేఖర్‌రెడ్డి,రోడ్డుప్రమాదంలో గాయపడ్డ రాజును మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పరామర్శించి ధైర్యం చెప్పారు.బాధితుల కుటుంబసభ్యులతో ఆమె మాట్లాడుతూ ఏ సమస్య వచ్చిన కంగాటి కుటుంబం తలుపు తట్టాలని వారికి ఆమె భరోసా ఇచ్చారు.వైద్యచికిత్సలపై వైద్యులను ఆమె అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు వైకాపా నాయకులు,మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలో రూ.1.74 లక్షలు రికవరీ

- రూ.33,000 పెనాల్టీ విధింపు - వెంటనే చెల్లించాలంటూ అధికారుల ఆదేశాలు



**మంత్రాలయం,మార్చి 23,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల్లో 2024-25 సంవత్సరానికిగాను జరిగిన ఉపాధి పనులకు ప్రభుత్వ అధికారులు సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని 20 పంచాయతీ గ్రామాల్లో ఈ తనిఖీ చేశారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.ఈ కార్యక్రమం పిడి వెంకటరమణయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు.పిడి తెలిపిన వివరాల మేరకు అన్ని గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులకు గాను అన్ని గ్రామాల ఉపాధి సిబ్బందికి రూ.1.74 లక్షలురికవరీకి ఆదేశించామన్నారు. అదేవిధంగా రూ.33,000 పెనాల్టీ విధించామన్నారు.ఈ మొత్తాన్ని త్వరలోనే ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించారు.ఇందులో కాచాపురం రూ.1824,వి.తిమ్మాపురం రూ.28996,సూగూరు రూ.1897, చిలకలడోణ రూ.11344,మంచాల రూ.97,625,పరమాన్‌దొడ్డి రూ.18577,మాలపల్లి రూ.1840, చెట్నహళ్ళి రూ.3791,సౌళహళ్ళి రూ.8165 రికవరీకి ఆదేశించామన్నారు.కావున ఉనాధి పనుల్లో ఎవరుకూడా అవినీతికి పాల్పవద్దన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి మాధవీలత,ఏపిడి లోకేశ్వర్, ఎంపిడిఓ రాధ,ఎస్‌ఆర్‌పి నాగార్జున,ఆదినారాయణ,ఏపిఓ తిమ్మారెడ్డి,ఈసి శ్రీనివాసులు ఆయా గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్‌లు,ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## క్రైస్తవ మత బోధకుడుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**పెద్దకడుబూరు,మార్చి 28,ప్రభాతవార్త**

క్రైస్తవ మత బోధకులు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వైసిపి మండల నాయకులు బొగ్గుల అర్లప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దకడుబూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవాన్ని బోధిస్తూ ప్రజల మద్య సోదరభావాన్ని పెంచేందుకు కృషి చేస్తున్న పాస్టర్‌పై కొంతమంది మతచందాసవాదులు చంపుతానంటూ బెదిరిస్తూ అనేక బెదిరింపులకు పాల్పడ్డారని దాని తర్వాతనే ఆయన అనుమానస్పదంగా మృతిచెందారన్నారు. రాష్ట్రంలో అన్ని మతాలకు స్వేచ్ఛ ఉంటుందని ఏ ఒక్క మతాన్ని సంబంధించిన స్వేచ్ఛను అడ్డుకోరాదన్నారు. పాస్టర్ మృతిపై తక్షణమే సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్,హోం శాఖ మంత్రిలు స్పందించి సమగ్ర విచారణ చేపట్టి దోషులకు కఠిన శిక్ష విధించి క్రైస్తవులకు న్యాయం చేయాలన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన తుగ్గలి నూతన ఎం.పి.పి.



**తుగ్గలి,మార్చి 28,ప్రభాతవార్త:** తుగ్గలి మండలం నూతన ఎం.పి.పి.గా ఎన్నిక అయిన రాచపాటి రామాంజనమ్మ వైకాపా ననాయకులతో కలిసి కర్నూలులో పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి గజమాలతో సత్కరించి తనపై నమ్మకం ఉంచి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం విభాగ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నాగేష్‌యాదవ్, జడ్పీటిసి పులికొండ నాయక్, మండల అధ క్షుడు అట్ల గోపాల్‌రెడ్డి, వైస్ ఎం.పి.పి.లు మల్లికార్జునరెడ్డి, ఎర్రనాగప్ప, ఐటి వింగ్ తాలుకా అధ క్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ చాంద్‌బాషా, తుగ్గలి మోహాన్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, రామకొండ సుధాకర్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, అట్ల బసిరెడ్డి, రాతన మోహాన్‌రెడ్డి, టిఎండి హుశ్శేన్, గుంత రఘు, గోవిందరాజులు, గిరిగిట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, వాంటీర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు హానుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులలో క్యూబిక్ మీటర్ ధర పెంచాలి..



**మిడుతూరు మార్చి 27 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులకు సంబంధించి క్యూబిక్ మీటర్ ధర పెంచాలని సిపిఎం ఎమ్మెల్ లిబరేషన్ పార్టీ గ్రామీణ వ్యవసాయ కార్మిక రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, చెరుకు చర్ల సుధాకర్ డిమాండ్ చేశారు. ఉపాధి పనులలో క్యూబిక్ మీటర్ ధర పెంచడం వల్ల రైతులకు కూలి పెరుగుతుందని దీనిపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని ఆయన అన్నారు. అంతేకాకుండా వంద రోజులు పనులు పూర్తయిన ఉపాధికూలీలకు గడ్డపార, పిశాచి, చలిక లను ఉచితంగా పంపిణీ చేయాలన్నారు అదేవిధంగా ఉపాధి కూలీలు పనిచేసే ప్రాంతాలలో షెడ్లు ఏర్పాటు చేయాలని వేసవి ఎండలతో కూలీలు ఇబ్బంది పడుతున్నారని వీటితోపాటు మెడికల్ కిట్లు మజ్జిగ సప్లై చేయాలని అన్నారు. అదేవిధంగా ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన ఆరు వారాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రమణ ,నాగన్న ,రాజు, అఖిల్ ,రాజేష్ ,ఏసన్న ,సరోజమ్మ ,రాధమ్మ ,పుష్పావతి ,శేషమ్మ ,ప్రమీలమ్మ , పాల్గొన్నారు.

## ఎపి మోడల్‌స్కూల్‌లో ప్రవేశానికి ప్రచారం

**ఆలూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త**

ఆలూరు ఎపి మోడల్ స్కూల్‌లో ఆరు, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి ప్రవేశపరీక్ష గురించి ప్రచారం నిర్వహిస్తున్నట్లు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ రచ్చకొండ రాఘవరావు, ఎస్ఎంసి ఛైర్మన్ విశ్వేశ్వరస్వామి, సీనియర్ అధ్యాపకులు బాలక్రిష్ణ తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని హత్తిబెళగల్, అగ్రహారం, కురవల్లి గ్రామంల్లో పర్యటించి ఆరవతరగతిలో ప్రవేశానికి ఈనెల 31న చివరితేదీగా నిర్ణయించినట్లు ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదవతరగతి పూర్తి చేసిన వారు మోడల్‌స్కూల్‌లో ఎంట్రెన్సు అప్లికేషన్‌ను ఆన్‌లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ ఎంట్రెన్సుకు ఈనెల 20వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అర్హతగల విద్యార్థులు మోడల్‌స్కూల్‌కు దరఖాస్తుచేసుకోవాలని సూచించామన్నారు. మోడల్‌స్కూల్ ప్రత్యేకతలను, విద్యార్థుల విజయగాథలను ప్రజలకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించాలని వారు సూచించారు.

## కౌలు రైతులను ఆదుకోవాలి

**తుగ్గలి,మార్చి 28,ప్రభాతవార్త:** కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ, పంటల భీమా బ్యాంక్‌లలో రుణాలు ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయం నందు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి మాబుపీరా, సిపిఐ పార్టీ నాయకులు నాగరాజు, మహాబూబ్‌బాషా, రమేష్,రాముడు,సుంకన్న,రాజేష్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలబ్ధిదారులకు రూ.5.96కోట్లు : జిల్లా హౌసింగ్ పిడి



**చాగలమర్రి, మార్చి 28, ప్రభాతవార్త**

నంద్యాల జిల్లాలో గృహనిర్మాణాలు చేపట్టిన బిసి, ఎస్‌సి, ఎస్‌టి, చెంచులకు అదనపు సహాయం క్రింద రూ.5.96కోట్లు జమ చేసినట్లు జిల్లా హౌసింగ్ పిడి హరిగోపాల్ తెలిపారు. శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని కస్తూరిభా సమీపంలో లేఅవుట్లలో గృహనిర్మాణాలను పరిశీలించి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహనిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఎస్‌సి, బిసిలకు రూ.50వేలు, ఎస్‌టిలకు రూ.75వేలు, చెంచులకు రూ.లక్ష అదనపు సాయం మంజూరు చేసిందన్నారు. జిల్లాలో 9432 గృహాలు లక్ష్యం కాగా నేటివరకు 4212 గృహాలు పూర్తి అయ్యాయని, మిగిలినవి మే చివరి నాటికి పూర్తిచేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. చాగలమర్రి మండలంలో 260మంది లబ్దిదారులకు రూ.38.42లక్షల అదనపు ఆర్థికసాయం వారి ఖాతాల్లో జమచేశామన్నారు. పిఎంఎవై 2.0 సర్వే ద్వారా గృహాలు మంజూరు కొరకు సంబంధిత సచివాలయాల ఇంజనీరింగ్ సహాయకులను సంప్రదించి ఈనెల చివరికల్లా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఎన్‌టిఆర్ హౌసింగ్ మంజూరైన బేస్‌మెంట్ నుంచి వివిధస్థాయిలలో ఉన్న వారు కూడ పిఎంఎవై సర్వే నమోదు చేసుకోవాలన్నారు. గతంలో గృహనిర్మాణాలు చేసుకోకున్న లబ్దిపొందినట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తుంటే అలాంటి వారు తమ వివరాలను కార్యాలయంలో అందజేస్తే వాటిని గృహనిర్మాణ కార్యాలయానికి పంపంచి పునరుద్దరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ విజయకుమార్, ఎఇ నరసింహారావు, వర్క్ ఇన్స్పెక్టర్ ఓబులేసులు ఉన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్

- ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు



**మంత్రాలయం,మార్చి 28, ప్రభాతవార్త:** మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి,సుంకేశ్వరి,మాలపల్లి గ్రామాల్లోని సచివాలయాలను ఆదోనిసబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సచివాలయ ఉద్యోగుల పనితీరును పరిశీలించారు.సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా లేదాఅంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా గతంలో గ్రామాల్లో జరిపిన రెవిన్యూ సదస్సుల్లో రైతులనుండి వచ్చిన భూముల సమస్యల్లో ఎన్ని పరిష్కరించారంటూ రెవిన్యూ అధికారులతో వివరాలు సేకరించారు.చెరువులో నీరు లేకపోవడంతో మా పంటలు ఎండిపోతున్నాయంటూ సుంకేశ్వరి గ్రామ రైతులు సబ్‌కలెక్టర్ దృష్టికి తెలియజేశారు.వెంటనే ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన సబ్‌కలెక్టర్ అధికారులతో చర్చించి మీ సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.వీరివెంట తహాశిల్దార్ సల్కాపుర ఒరవి,విఆర్‌ఓలు నరసప్ప,ఆనందు,ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## శేఖీతో చేసుకున్న ఒప్పందం రద్దు చేయాలి



**నందికొట్కూరు,మార్చి 28,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం శేఖీతో చేసుకున్న ఒప్పందం వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని విధ్యుత్ కార్యాలయం వద్ద బెస్తరాజు అధ్యక్షతన ధర్నా చేసి డిఈఈ శ్రీనువాసులు కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు విధ్యుత్‌చార్జీలు పెంచబోమని విధ్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని అయితే అధికారంలోకి వచ్చిన తరువాత గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ళలో 32 వేల కోట్లు విధ్యుత్ చార్జీలు పెంచితే నేడు కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల కాలంలో రెండుసార్లు రూ.15485 కోట్లు సర్దుబాటు చార్జీలను ప్రజల నుండి ముక్కుపిండి వసూలు చేస్తోందని ఆయన ఆరోపించారు. ఒక పక్క రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక ,కార్మీకులకు కనీస వేతనం లేక, వ్యవసాయ కార్మీకులకు చేతి నిండ పనిలేదని, నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక అల్లాడి పోతుంటే ప్రభుత్వం ధరలు తగ్గించాల్సి పోయి ప్రభుత్వం విధ్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపుతున్నదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పంధించి విధ్యుత్ చార్జీలను తగ్గించాలని లేని పూక్షంలో ప్రజలతో కలిసి ఆంధోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.గోపాలకృష్ణ, పక్కీర్‌సాహెబ్, శ్రీనువాసులు, నాగన్న, బాబు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి..!





**ఆదోని అర్బన్,మార్చి 28,ప్రభాతవార్త**

పట్టణంలో అక్రమంగా డబ్బాలు ఏర్పాటు చేసుకుని పేదప్రజల డబ్బును దండుకుంటున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కమీషనర్ కృష్ణను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అనేక చోట్ల కొంతమంది వందల సంఖ్యలో (బస్టాండ్, స్మశానవాటిక,ప్రభుత్వ ఆసుపత్రిలో ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలం,చిన్నమార్కెట్ పరిసరాల్లో) డబ్బాలు ఏర్పాటు చేసి బాడుగలను వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొందుతున్నారన్నారు. ఈ అక్రమ డబ్బాలు కాలువ గట్ల మీద, పాదాచారులకు అడ్డంగా ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఏర్పాటయ్యాయి. ప్రజల నిత్యజీవితంలో అవి తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయన్నారు. ఈ డబ్బాల కారణంగా పాదాచారులకు రాకపోకలకు అంతరాయం కలుగుతుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు కాలువలు పరిశుభ్రం చేసేందుకు అసౌకర్యంగా ఉన్నదని, అలాగే మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయం కొంతమంది వ్యక్తుల చేతికి వెళ్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని వినమ్రంగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లోకేష్ కుమార్,బిజెపి జిల్లా కార్యదర్శి రమాకాంత్, నాయకులు వాల్మీకి సాయి ప్రసాద్, తాయన్న,వాల్మీకి చంద్ర,జాఫర్,లక్ష్మీనారాయణ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆర్యవైశ్యులకు కిట్ల పంపణి

**వెలుగోడు, మార్చి 28, ప్రభాతవార్తః** పేద ఆర్యవైశ్యులకు ఉగాది పండుగ సందర్భంగా కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్ ఆధ్వర్యంలో 40 కిట్లను పట్టణంలో వాసవి కాంప్లెక్స్ నందు శుక్రవారం ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు బచ్చు రాము, వెలుగోడు మండల మర్చెంట్ అసోసియేషన ప్రసిడెంట్ బల్లాని వెంకట సత్యానారాయణ పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవసు నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తు ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో టి సంజీవరాయుడు, ఎల్ నాగార్జున, ఎల్ మల్లిఖార్జున, టి రవి, ప్రసాద్, టి సమంతు, టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి సంయుక్త కార్యదర్శిగా సత్యగౌడ్ ఎన్నిక



**పెద్దకడుబూరు,మార్చి 28,ప్రభాతవార్త**

మండల పరిధిలో కల్లుకుంట గ్రామానికి చెందిన ఈడిగ సత్యనారాయణ గౌడ్ వైసిపి రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సత్యనారాయణగౌడ్ గత కొన్నేళ్లుగా వైసిపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర కమిటీలో మంత్రాలయం నియోజకవర్గం నుంచి పెద్దకడుబూరు మండలానికి చెందిన ఈడిగ సత్యనారాయణగౌడ్‌ను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎన్నికవడం పట్ల వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంరెడ్డి,మండల కన్వినర్ రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు అభినందించారు. తనకు రాష్ట్ర పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, యవనేత ప్రదీప్‌రెడ్డి,మండల వైసిపి నాయకులకు సత్యనారాయణగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆ మండలంలో...ఆ ఏడు ట్రాక్టర్ల హవా..!

**- ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆ ట్రాక్టర్లు**
**- ప్రెస్‌నోట్ రాకతో ట్రాక్టర్లు పరుగో పరుగు**

**నందవరం, మార్చి 28, ప్రభాతవార్త:** నాగలదిన్నె తుగభద్ర నది నుండి ఇసుక అక్రమ తవ్వకాలు రవాణా అధికారుల సహకారంతో చక్కగా ఎటువంటి అటం కాలు లేకుండా కొనసాగుతుందని ఎమ్మిగనూరు మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ శుక్రవారం వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 30 ట్రాక్లర్లు ఇసుక తరలించేవి వీటిపై ప్రజలు ఫిర్యాదు చేయడంతో అధికారులు నామమాత్రంగా వాటిని అపారు. ఇది రాజకీయ పెద్దలకు సహించలేదు. తమ అధికారం ఉండగా మా ట్రాక్టర్లను అపడమేంటి అని ఈ అక్రమ వ్యాపారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకునారు. ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఏ అధికారి పట్టించుకోకూడదు.. ఆ 7 ట్రాక్టర్ల నాయకులు మాట్రాక్టర్లు ఇసుక రవాణా చేయాల్సిందేనని అధికారులను అదేశించినట్లు తెలిపారు. నాయకులకు అనుగుణంగా ఉండే ఈ ఏడు ట్రాక్టర్లను నిర్ణయించుకొని ఇసుక అక్రమ రవాణా నెలల తరబడి ఇటు రెవిన్యూ పోలీస్ ప్రభుత్వ కార్యాలయాల ముందే కొనసాగిస్తున్నారు. ఈ ఏడు ట్రాక్టర్లను పోలీసులు, రెవిన్యూ శాఖ అధికారులు అడ్డుకోవడం జరపవని ఇసుక అక్రమ రవాణాలో రెవిన్యూ, పోలీస్ అధికారులకు వారం వారం మామూళ్లు కూడ ఇస్తున్నారు. ఈ ఏడు ట్రాక్టర్లు కాకుండా ఇతర ట్రాక్టర్లలో ఇసుక రవాణా చేస్తే వాటిని పోలీసులు పట్టుకుంటున్నారు. కేవలం ఆ ఏడు ట్రాక్టర్లే ఇసుక రవాణా చేయాలని చెబుతున్నారు. ఆ ఏడు ట్రాక్టర్లు నందవరం రెవిన్యూ, పోలీస్‌స్టేషన్ ముందు నుండి రాత్రి పగలు ఇసుక అక్రమ రవాణా చేస్తూనే ఉంటాయి. స్థానిక ప్రజలు ఏవరివి అని చర్చించుకుంటే ఆ ఏడు ట్రాక్లర్లు గవర్నమెంటు ట్రాకర్లు అని పిలుపుచుకుంటున్నారు. అవినీతి అక్రమాలకు కూడ రాజముద్ర వేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఎమ్మిగనూరు ప్రాంతంలో రాజకీయ అక్రమాలను అవినీతి దందాలను అరికట్టె పరిస్థితి దగ్గరలో కనబడటం లేదు. కేవలం ప్రజలు గమనించి జాగ్రత్త పడాల్సిందేనని ఆయన ప్రకటన రూపకంగా తెలియపరిచారు.





ప్రెస్ నోట్ రాకతో ట్రాక్లర్లు పరుగో పరుగు: నాగలదిన్నె తుంగభద్ర నదిలో ఆ గవర్నమెంటు ట్రాక్టరుల్లగా పిలువబడే ఏడు ట్రాక్టర్లు ఇసుక అక్రమ రవాణా పగలురేయి తెలియకుండా తరలిస్తున్నారు. ఎమ్మిగనూరు మాజీ కౌన్సిలర్ కోనేరు ప్రెస్‌నోట్ రావడంతో నిద్రావస్థలో ఉన్న రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. దీంతో తుంగభద్ర నదిలోని ట్రాక్టర్లను అధికారులకు కనుసైగల్లోనే పరుగులు తీయించారు.

# కాపలా లేని.. వన్య ప్రాణి సంరక్షణ కేంద్ర ముఖద్వారం..!

**మిడుతూరు మార్చి 28 ప్రభాతవార్త:** ప్రపంచంలో మిడుతూరు మండలం రోల్లపాడు గ్రామం అనే పేరు చెప్పగానే గుర్తుకు వచ్చేది గ్రేట్ ఇండియన్ బట్టమేక పక్షి. ఈ పక్షి ప్రపంచంలోనే అత్యంత వేగంగా అంతరించిపోతున్న పక్షులలో మొదటి స్థానంలో ఉంది. గతంలో బట్టమేక పక్షులు రోల్లపాడు పరిధిలో సంచరించడంతో ఈ గ్రామానికి ఈ ప్రాంతానికి అత్యధిక ప్రాధాన్యత లభించింది. అయితే 932 హెక్టార్ల విస్తీర్ణంలో రోళ్లపాడు వన్యప్రాణి సంవత్సర కేంద్రం ఏర్పాటు అయింది. దీంతో అప్పటినుండి వన్య ప్రాణి సంరక్షణ కేంద్రానికి ప్రాధాన్యత పెరగడంతోపాటు అటవీ శాఖ నిబంధనలు కూడా అమలులోకి వచ్చాయి. కాగా గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి బట్టమేక పక్షి ఈ ప్రాంతంలో కనిపించకుండా కనుమరుగయింది. గతంలో ప్రతి ఏడాది ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో బట్టమేక పక్షి ఈ ప్రాంతానికి వలస వచ్చి గుడ్డు పెట్టి సంతాన ఉత్పత్తి జరిగేది. కానీ ఇప్పుడు పక్షి రాకపోవడంతో వన్యప్రాణి సంరక్షణ కేంద్ర పరిధిలో జింకలు, ఇతర పక్షులకు ఆవాస కేంద్రంగా మారింది. కానీ ఇప్పుడు ఇక్కడ అధికారుల కొరత తో సమస్యలు మొదలైనట్లు తెలుస్తుంది. సంరక్షణ కేంద్ర పరిధిలో విధులు నిర్వహించే ప్రధాన అధికారి దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడంతో ఇక్కడ పరిస్థితి ఆగమగోచరంగా మారినట్లు పరిస్థితులను బట్టి కనపడుతుంది. ముఖ్యంగా వన్య ప్రాణి సంరక్షణ కేంద్ర ముఖద్వారం వద్ద కాపలా ఎవరు లేకపోవడంతో భారీ వాహనాలు ఇష్టరాజ్యంగా రాక పోకలు సాగిస్తున్నాయని పలువురు అంటున్నారు. ఈ వాహనాల రాకపోకలతో అక్కడ ఎర్రదుమ్ము దాదాపు ఫర్లాంగు దూరం సంరక్షణ కేంద్ర పరిధిలో విస్తరించి వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది. అటవీ శాఖ నిబంధనల ప్రకారం ఈ రహదారుల వెంట వాహనాలు సంచరించడం నిషేధం.కానీప్రధాన ముఖ ద్వారం వద్ద కాపలా లేకపోవడంతో వాహనాలను అడ్డుకునే వారు ఎవరు లేరు. సంబంధిత అధికారులు స్పందించి వన్యప్రాన్ సంరక్షణ కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.





# కన్నడ భక్తుల కోసం ప్రత్యేక రైలు

**- నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి**

**నంద్యాల, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి**



ఉగాది పండుగను పురస్కరించుకుని కర్నాటక, మహారాష్ట్రాల నుంచి వందల కిలోమీటర్ల దూరం కాలినడకన కన్నడ, మరాఠి భక్తులు నంద్యాల జిల్లా శ్రీశైల పుణ్యక్షేత్రం చేరుకుని భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దరి శంచుకున్న తర్వాత తిరుగు ప్రయాణ సౌకర్యార్థం దక్షణమధ్య రైల్వే అధికారులు రైలు సౌకర్యం కల్పించినట్లు నంద్యాల ఎంపి డా.బైరెడ్డిశబరి శుక్రవారం తెలిపారు. నంద్యాల-మార్కాపుర్ రోడ్ రైల్వేస్టేషన్ మీదుగా ఈనెల 31న నడవనున్న గుంటూరు-హుబ్లీ-గుంటూరు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును కర్నాటక, మహారాష్ట్ర వాసులు సద్వినియోగం చేసుకోవాలని, నంద్యాల మీదుగా శ్రీశైలానికి వెళ్లే భక్తులు, తిరుగు ప్రయాణంలో రైలును సద్వినియోగం చేసుకోవాలని ఎంపి శబరి కోరుతున్నారు.

# రీ-సర్వే పనులపై నిర్లక్ష్యం వహించరాదు

**- ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్**



**మంత్రాలయం, మార్చి 28, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో జరుగుతున్న భూముల రీ-సర్వే పనులపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు.శుక్రవారం ప్రభుత్వం రీ-సర్వేలో పైలెట్ ప్రాజెక్ట్‌గా చెట్నహళ్ళి గ్రామాన్ని ఎంపిక చేసింది.ఇందులో భాగంగా రీ-సర్వే పనులను తనిఖీ చేయడానికి సబ్‌కలెక్టర్ చెట్నహళ్ళి గ్రామాన్ని సందర్శించారు.రీ-సర్వే పనులు ఎలా జరుగుతున్నాయోడిటి సరస్వతిని అడిగి తెలుసుకున్నారు.ఎంతమంది రైతులు,ఎన్ని ఎకరముల భూమిలో రీ-సర్వే పూర్తయ్యింది తదితర వివరాలను సేకరించారు.ఈ భూముల రీ-సర్వేలో ఎటువంటి అవకతవకలు చేయకూడదన్నారు.కావున అధికారులు పగడ్బందీగా రీ-సర్వే పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీరివెంట తహశిల్దార్ రవి,మండల సర్వేయర్ అశోక్,గ్రామ సర్వేయర్ నవీన్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి గ్యాంగ్‌లపై అప్రమత్తంగా ఉండాలి: సిఐ మంజునాథ్

**- పెట్రోల్ బంక్‌లు, పశువుల సంతకు వచ్చే వాహనాలే టార్గెట్..**

**కోసిగి, మార్చి 28, ప్రభాతవార్త**



అర్ధరాత్రి దొంగతనాలకు పాల్పడే గ్యాంగ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోసిగి సిఐ మంజునాథ్ కోరారు..శుక్రవారం సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ హనుమంతరెడ్డి కోసిగిలోని మూడు పెట్రోల్ బంక్‌లను పరిశీలించి అందులో పని చేస్తున్న వారిని విచారించారు.. ఏదైన అనుమానస్పదంగా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.. అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు.. అలాగే విలేకర్లతో మాట్లాడారు..ఈ సందర్భంగా సిఐ మంజునాథ్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన కొంతమంది పాత నేరస్తులు అనంతపురం జిల్లా, తెలంగాణా రాష్ట్రం గద్వాల జిల్లా వైపు అర్ధరాత్రి సమయంలో పెట్రోల్ బంక్‌లను టార్గెట్ చేసుకుని వారిని బెదిరించి గ్యాంగ్ దొంగతనానికి పాల్పడుతున్నారని తెలిపారు..అలాగే పశువుల సంతకు వస్తున్న వాహనాలపై దాడులు చేసి వారిని టార్గెట్ చేసుకుని చోరీలకు పాల్పడుతన్నారన్నారు.. ఈ గ్యాంగ్ తెల్లటి బొలేరో వాహనంలో ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.. కాగా ఇదే గ్యాంగ్ గురువారం రాత్రి కర్నూలు జిల్లాలో ప్రవేశించిందని, ఈ నేపథ్యంలో పెద్దతుంబలం, మాధవరం, మంత్రాలయం,కోసిగి వైపు ఈగ్యాంగ్ వాహనంతో పాటు ఈప్రాంతాలకు రావడం జరిగిందన్నారు..పెట్రోల్ బంక్‌ల వద్ద హల్‌చల్ చేస్తూ పెట్రోల్ వేయించుకునివారికి డబ్బులు ఇవ్వకపోవడంతో పాటు వారి వద్దనున్న కలెక్షన్ డబ్బులను తీసుకుని వెళ్తున్నారని వీరి పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలని,ఇలాంటి సంఘటనలు గానీ, ఇలాంటి తెల్లని బొలొరో వాహనం గానీ ఎవరికైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే తమకు ఫోన్ చేయాలని కోరారు..తమకు తెలియజేయాల్సిన నంబర్లు సిఐ 9121101155 లేదా, ఎస్ఐ 9121191154 కు తెలియజేయాలని కోరారు..

# విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

**బనగానపల్లె, మార్చి28, ప్రభాతవార్త:**



నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు నందివర్గం పోలీసులు శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. డోన్ డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి, నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో నందివర్గం జెడ్పీ హైస్కూల్ మరియు విజయనికేతన్ స్కూల్ నందు పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాసేందుకు హాజరవుతున్న విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్థులకు వేడిమి నుంచి కొంత ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ పంపిణీ చేపట్టారు.

# తండ్రి కోరిక నెరవేర్చిన.. హరిబాబు

**- సేవలకు ప్రతిఫలం.. .నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్‌గా గుంటుపల్లిహరిబాబు**
**- ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన గుంటుపల్లి**



**నంద్యాల, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి** టిడిపిని నమ్ముకుంటే పదవులు వరిస్తాయనేందుకు నిదర్శనం గుంటుపల్లి కుటుంబం. కుటుంబమంతా ప్రజాసేవలోనే ఉండటం, టిడిపి పార్టీ స్థాపించినప్పటి నుంచి టిడిపి విజయానికి ప్రధాన భూమికను గుంటుపల్లి కుటుంబీకులు పోషిస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో 40 సంవత్సరాలుగా ఉంటూ అటుపోట్లను అధిగమించి పార్టీనే నమ్ముకున్నారు. 2024లో ఎన్ఎండి.ఫరూక్ నంద్యాల ఎంఎల్‌ఏగా విజయం సాధించేందుకు బాగా పనిచేశారు. చిన్నతనం నుంచి ప్రజాసేవకే అంకితమైన గుంటుపల్లి హరిబాబు తండ్రి వెంకటేశ్వర్లు కోరికను నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని దక్కించుకుని హరిబాబు తీర్చారు. 1994 చాబోలు సహకారసంఘం ఉపాధ్యక్షులుగా, 1995లో రైతునగర్ ఎంపిటిసిగా వెంకటేశ్వర్లు పని చేసి అందరివాడయ్యారు. 2004లో అధికారములోనికి కాంగ్రెస్‌పార్టీ రాగా పార్టీలోకి రావాలని ఆహ్వానించినా చేరలేదు. అలాగే కర్నూలు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులుగా గుంటుపల్లివెంకటేశ్వర్లు, ఆయన సతీమణి కోటేశ్వరమ్మ 1980 నుంచి 1987 వరకు నంద్యాల మండల కో ఆప్షన్‌మెంబరుగా పనిచేశారు. 2020లో వెంకటేశ్వర్లు రాష్ట్ర రైతువిభాగం కార్యదర్శిగా పనిచేశారు. 21023-2024లో పలునియోజకవర్గాల్లో ఎన్నికల పరిశీలకుడిగా కొనసాగారు. పార్టీకోసం పనిచేసిన వారికి న్యాయం చేయడంలో కొత్త ఆలస్యం జరిగినా గుంటుపల్లి హరిబాబును నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్ గా అధిష్టానం ప్రకటించడంతో ఆయన అభిమానులు, పార్టీశ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. హరిబాబు ప్రస్తుతం మార్కాపురం నియోజకవర్గ పరిశీలకులుగా ఉన్నారు. జిల్లాలో ఇతరపార్టీలో చేరకుండ టిడిపి నమ్ముకుని ఉన్నవారిలో ఎన్ఎండి.ఫరూక్ తర్వాత స్థానం గుంటుపల్లి కుటుంబానికి దక్కడం విశేషం. ఈ సందర్భంగా గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న వారికి పార్టీ సముచితస్థానం కల్పిస్తుందని అన్నారు. మంత్రి ఎన్ఎండి.ఫరూక్, మంత్రి నారాలోకేష్, రాష్ట్రముఖ్య మంత్రి నారాచంద్రబాబు లకు, ప్రజలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గుంటుపల్లి హరిబాబును నంద్యాల మార్కెట్‌యార్డుచైర్మన్‌గా అధిష్టానం ప్రకటించడంతో రైతునగర్‌లో ఆయన అభిమానులు సంబరాలు చేసుకోవడంతో పాటు టపాసులు పేల్చి మిఠాయిలు పంచి అందరికీ ఆనందాన్ని పంచారు.

# చోరికి పాల్పడ్డా ఇద్దరు ముద్దాయిలు అరెస్టు

**అర్బన్ సిఐ రాము, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి**



**ఆత్మకూరు, మార్చి28, ప్రభాతవార్త:** పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపంలో ఈనెల 25వతేది రాత్రి సమయంలో భీరువా షాఫ్ బయట నిద్రిస్తున్న ముర్తుజావలి, రమణ అనే ఇద్దరు వ్యక్తులు మోటర్ బైక్‌పై వెళ్లి నిద్రలేపి డబ్బులు ఇవ్వమని బెదరించి ముర్తుజావలి తన చేతికి ఉన్న కడియంతో కొట్టి గాయపరిచి తన వద్ద నుంచి రూ.1000 విలువ చేసే సెల్‌ఫోన్, నగదు రూ.50 తీసుకోని వెల్లడంపై కేసు నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డిలు శనివారం మీడియా ముందు హాజపర్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాలతో చోరికి పాల్పడ్డా ముద్దాయిలను గాలింపు చర్యలు చేపట్టి రాబడిన సమాచారం మేరకు శనివారం ఉదయం 9గంటల సమయంలో ఉర్దు స్కూలు వద్ద అరెస్టు చేసి ముద్దాయిల నుంచి మోటర్ బైకు, కడియం తీసుకోని కోర్టుకు తరలించడం జరిగిందని సూచించారు. పట్టణ ప్రజలు వేసవి కాలంలో దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానస్పదంగా ఇళ్లమధ్యలో తిరిగే వ్యక్తులపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కేసులో పోలీసు సిబ్బంది రవి, మదార్, శివరామ్, లక్ష్మన్, వెంకటస్వామి, రంగస్వామి, అమీర్‌లు కలసి ముద్దాయిలను పట్టుకోవడంలో విధి నిర్వహణలో అలసత్వం నిర్వహించకుండా ఇచ్చిన పనిని నేరవేర్చిన సిబ్బందిని సిఐ రాము ప్రత్యేకంగా అభినందించారు.

# ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్‌పై చర్యలు తీసుకోవాలి



**కర్నూలు హాస్పిటల్, మార్చి 28, ప్రభాతవార్త:** కర్నూలు నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్‌లో పెషెంట్ల నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న వాటిని అదుపుచేయలేకపోతున్న ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌కు వినతిపత్రం అందజేశారు. కార్య క్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, నగర నాయకులు శివలు పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీనివాసులు, బీసన్నలు మాట్లాడుతూ నగరంలోని మెడికవర్, ఓమ్ని, కిమ్స్ లాంటి కార్పొరేట్ హాస్పిటల్లే కాకుండా ప్రతి హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ కింద పెషెంట్లను జాయిన చేయుచుకొని జాయిన్ అయిన తరువాత ఆరోగ్యశ్రీ కింద వచ్చే డబ్బులు సరిపోవని హాస్పిటల్ స్థాయిని బట్టి రూ.30 వేల నుండి లక్షరూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఇలాంటి వాటిపై ముఖ్యంగా ఓమ్ని హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ ఉన్నప్పటికి రూ.70 వేలు వసూలు చేశారని ఫోన్ పే ద్వారా చెల్లించిన డబ్బులను ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ దృష్టికి తీసుకెళ్లినా వాటిపై చర్యలు తీసుకోకపోవడం చుస్తుంటే అనేక అనుమానాలకు తావిస్తుందని వారు అనుమానం వ్యక్తం చేశారు. ఇలాంటి కో ఆర్డినేటర్ వల్ల రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పేద ప్రజలకు వైద్యం ఖర్చులు విఫరీతంగా పెరిగిపోతున్నాయని ఇలాంటి అధికారిపై సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు మంత్రిని కోరారు.

# ఎన్నాళ్ల.. కెన్నాళ్లకు..!



**మిడుతూరు మార్చి 27 ప్రభాతవార్త:** మండలంలోని మాస పేట గ్రామం నుండి 49 బన్నూరు గ్రామం వరకు వెళ్లే రహదారి మట్టి రోడ్డు పనులు మొదలుపెట్టడం హర్షణీయమని, ఎన్నాళ్ళ కె న్నాళ్లకు పనులు మొదలుపెట్టారని స్థానికులు అంటున్నారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సహాయ సహకారం చొరవతో నిధులు మంజూరు కావడంతో ఈ రోడ్డు పనులు చేయడం జరుగుతుందని టిడిపి నాయకులు తువ్వా భగీరథరెడ్డి, గుండంస్వామి రెడ్డిలు తెలిపారు. గతంలో ఈ రహదారి లో వాహనాలు, ఆర్టీసీ బస్సు రాకపోకలు సాగించేదన్నారు. అయితే రోడ్డు గుంతల మయం కావడంతో మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ఈ రహదారి వెంట ఆర్టీసీ బస్సు రాకపోకలు బంద్ అయ్యాయి. దీంతో ఈ రహదారి వెంటవెళ్లే బస్సు మాసాపేట, కడుమూరు మీదుగా చౌటుకూరు గ్రామానికి వెళ్ళేది. దీంతో ప్రయాణికులపై అధిక చార్జీ కూడా భారం అయ్యేది. కాగా ఇప్పుడు ఈ రహదారి మరమ్మత్తులు నోచుకోవడంతో గతంలో లాగా ఆయా గ్రామాల మధ్య బస్సు సర్వీసు మొదలు కావాలని స్థాని కులు కోరుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోని రహదారి మరమ్మత్తులు చేపట్టడం పట్ల ఎంపీ బైరెడ్డి సబరికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎంఎల్‌సి గంగుల, మాజీ ఎంఎల్‌ఏ గంగుల



**చాగలమర్రి, మార్చి 28, ప్రభాతవార్త**

చాగలమర్రి పట్టణంలో చక్రంబీడి అధినేత, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి షబ్బీర్ అహమ్మద్ నూతనంగా నిర్మించిన శిఖరం కాంప్లెక్సులో శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో వైకాపా మాజీ ఎంఎల్‌సి గంగులప్రభాకరరెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి, వైకాపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్‌బాబులాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒక్క పొద్దు రోజా తర్వాత ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. వారితో కలిసి గంగులప్రభాకరరెడ్డి, గంగులబ్రిజేంద్రారెడ్డిలు ఫతేహాలు జరిపారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన విందును వడ్డించారు. ఈ విందులో ఎంపిటిసి సత్యనారాయణ, ఉపసర్పంచ్ మెహమ్మద్ సోహెల్, వెంకటరమణ, శేషు, రమేష్, గణేష్‌రెడ్డి, రఘురాం, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాటుసారా నిర్మూలన జిల్లాగా.. తీర్చిదిద్దాలి

**- కోసిగి ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సుధీర్‌బాబు..**

**కోసిగి, మార్చి 28, ప్రభాతవార్త**

నాటు సారాయి నిర్మూలన రహిత జిల్లాగా కర్నూలు జిల్లాను తీర్చిదిద్దాలని, ఇందు కోసమే నవోదయం 2.0 కార్యాక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టిందని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సుధీర్‌బాబు అన్నారు..శుక్రవారం ఆయన కోసిగి ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌ను అకస్మీకంగాతనిఖీ చేసారు.. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ భార్గవరెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.. ప్రభుత్వం అమలు చేస్తున్న నవోదయం 2.0ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాటుసారాపై దాడులు నిర్వహించి ఎప్పటిప్పుడు కేసులను నమోదు చేయాలన్నారు..అనంతరం సుధీర్ బాబా మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వలననే నేడు సమాజంలో అనేక అసాంఘీక కార్యకలాపాలుమహిళలపై అఘాయిత్యాలు, దాడులు వంటివి అనేక సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు..ముఖ్యంగా నాటుసారాయి రవాణా తయారీవిక్రయాలు సారాయి నిషేధించడం వలన కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించేందుకే గ్రామాల్లో అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు.నాటుసారాయి తయారు, విక్రయాలుపై ప్రజల వద్ద ఎటువంటి సమాచారం ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియ పరిచిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.. మరీ ముఖ్యంగా ఇలాంటి సమాచారం అందించిన వారి పేర్లు బయట పెట్టకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనితెలిపారు.. ఇక గ్రామాల్లో నాటుసారాపై సదస్సులు ఏర్పాటు చేసి వారి చేత ప్రతిజ్ఞను చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు..ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



# శ్రీశైలం ఎంఎల్‌ఏకు.. భద్రత..!

**: ప్రజా ప్రతినిధుల కదలికలే టార్గెట్ అనే వార్త కథనానికి స్పందన**
**: తరతరలుగా ప్రజా అభిమానం ఓటు బ్యాంకుతో ప్రజా అధినేత**
**: నియోజకవర్గంలో 2ప్లేస్2 నియమించిన ప్రభుత్వం**
**: టిడిపి పార్టీలో రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పుతున్న ఓ.. నాయకుడిపై డేగా కన్ను**


వార్త
ప్రజాప్రతినిధుల కదలికలే.. టార్గెట్..!?



**ఆత్మకూరు, మార్చి28, ప్రభాతవార్త:** మూడు మాసాల క్రితం తెలుగు జాతీయ దిన పత్రిక వార్త పత్రికలో ప్రజా ప్రతినిధుల కదలికలే టార్గెట్ అనే వార్త శీర్షిక వెలువడిన సంగతి పాఠకులకు ఇది వరకు విదితమే శ్రీశైలం ఎంఎల్‌ఏకు భద్రత పెంచేందుకు ప్రభుత్వం 2ప్లేస్2 క్యాడర్‌ను నియమించినట్లు సమాచారం. శ్రీశైలం నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాల నుంచి చరిత్రగా చెబుకునే రాజకీయ కుటుంబం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి కుటుంబం అని చెప్ప వచ్చు. ఈ కుటుంబంలో తరతరాలుగా రాజకీయంగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. ఈ నేపథ్యంలోనే 1997 సంవత్సరంలో శ్రీశైలం నియోజకవర్గంలో మాజీ మంత్రి మావోయిస్టుల పేరుతో హత్య చేసిన సంఘటన దృష్టిలో పెట్టుకోని ప్రస్తుతం ఎన్‌డిఏ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నేతలు చేస్తున్న కుట్ర రాజకీయాలపై ముందస్తుగానే పసికట్టి నల్లమలలో ప్రజాప్రతినిధులను టార్గెట్ చేస్తున్న ఎంఎల్‌ఏలకు భద్రత పెంపుపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా శ్రేయోస్సు కోసం పాటు పడుతూ ప్రజా అభిమానంతో ఓటు బ్యాంకు క్యాడర్ సంపాదించుకోని ప్రజలోనే నిత్యం సేవకుడిగా ఉన్న కుటుంబం బుడ్డా కుటుంబ మని చెప్పవచ్చు. శ్రీశైలం, మహనంది, ఆత్మకూరు, బండిఆత్మకూరు, వెలుగోడు మండలాలతో పాటు కలుపుకోని నియోజక వర్గం అంతా ఎంఎల్‌ఏ పర్యటన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలోనే ప్రజా ప్రతినిధులే టార్గెట్ అనే శీర్షికకు స్పందించిన ప్రభుత్వం నేడో రేపో 2ప్లేస్2 భద్రతను నియమించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన్నట్లు సమాచారం. నిఘా విభాగాలు ఇచ్చిన సమాచారంలో వాస్తవాలు ఉండడంతో మరోసారి భద్రత పెంచేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఏదిఏమైన్నప్పటికి శ్రీశైలం నియోజకవర్గంలో సున్నిపెంట, శ్రీశైలం మండలం ప్రాంతానికి చెందిన కొందరు వైసిపి నాయకులు టిడిపి పార్టీలో కీలకంగా రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయం కొనసాగిస్తున్న ఓ నాయకుడిపై డేగా కన్ను వేసిన్నట్లు విశ్వసనీయమైన సమాచారం. భద్రతతో పాటు వైసిపి నాయకుల కదలికలపై ప్రభుత్వం ఇది వరకే నిఘా ఉంచిన్నట్లు తెలసింది. అయితే కొందరు వైసిపి పార్టీలో ఉన్న నేతలు సానుబూతి పరులం అంటూ కొన్ని కార్యకలపాలు నడిపిస్తున్న వారిపై నిఘా ఉంచిన్నప్పటికి మరి కొందరు అదే పనిగా టిడిపి నేతలనే టార్గెట్ చేస్తామంటూ హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజలో రహస్యంగా చర్చించుకుంటున్నట్లు సమాచారం. ఏదిఏమైన్నప్పటికి నల్లమల అటవీ ప్రాంతంలో టిడిపి ముఖ్య నేతలపై డేగాకన్ను వేసిన వైసిపి కుట్రలను తిప్పికొట్టే విదంగా ఎన్‌డిఏ ప్రభుత్వం ముందుకు వెళ్తాంది. ఈనేపథ్యం లో మరోసారి నియోజకవర్గ స్థాయిలో టిడిపి ద్వితీయ శ్రేణి నేతలందరు అలర్టుగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రజలకు సేవ చేస్తూ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజా శ్రేయోస్సు పాటు పడుతున్న ఎంఎల్‌ఏకు భద్రత కల్పించడంపై పలువురు రాజకీయ విశ్లేషకులు, మేదావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.